VISALAANDHRA VIJAYAWADA. PHONE: No 370

700532

నేడే చూడండి!
విజయవాడ - అలంకార్ లో
రోజూ 3 ఆటలు
విజయవంతముగా నడుచుచున్న
సావిత్రి, నాగేశ్వరరావు, రేలంగి నటించిన శంభు ఫిలింస్‌వారి
నమ్మిన బంటు

విశాలాంధ్ర

సంపుటి 8] విజయవాడ * 11 జనవరి 1960 * సోమవారం [సంచిక 273

6 ఇయాపెనలు రిజిషరు నెం. A-193

FILE COPY

For Iris INKS
CONTACT
AUTHORISED DEALER & STOCKIST
శ్రీవిజయలక్ష్మీ పేపరు & ప్రెసెస్ స్టేషన్ రోడ్ - కర్నూలు

కలకత్తా సభలో శ్రీ నంబూద్రిపాద్‌కు రు. 76000 సమర్పణ

కేరళ ఎన్నికల పోరాట స్వభావాన్ని గురించి సభలో మాజీ ముఖ్య మంత్రి వివరణ

ప్రజాతంత్రవాదులంతా కేరళలో కమ్యూనిస్టు పక్షంవైపే వున్నారని స్పష్టీకరణ

కలకత్తా, జనవరి 9

దేశంలోని అభ్యుదయ మనస్తత్వం గలవారంతా కేరళ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీకి నైతికసహాయమిచ్చి గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యానికి విజయాన్ని చేకూర్చవలసిందిగా నేడిక్కడ బ్రహ్మాండమైన బహిరంగసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో శ్రీ నంబూద్రిపాద్‌కు కేరళ కమ్యూనిస్టు ఎన్నికలనిధికోసం బెంగాల్ కమ్యూనిస్టు కమిటీ 76 వేల రూపాయలను సమర్పించింది

శ్రీ నంబూద్రిపాద్ తన ప్రసంగంలో యిలా అన్నారు

ముస్లింలీగు, పి యస్ పి లతో కూడిన కాంగ్రెసుకూటమి ఈ ఎన్నికల్లో విజయం పొందడానికి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఎందుకు తోడ్పడుతున్నారో నాకు ఆశ్చర్యంగా వుంది ఈ కూటమిలోని భాగస్వాములు శ్రీ నెహ్రూ విదేశాంగ విధానంలోని మూలసూత్రాలకే వ్యతిరేకులని అందరికీ తెలిసినవిషయమే ఆయన అనుసరిస్తున్న విదేశాంగ విధాన ప్రధానసూత్రాలను ఖచ్చితంగా బలపరుస్తున్నది కమ్యూనిస్టుపార్టీయే

బెంగాల్ ప్రజలు ప్రదర్శించిన ఆదరాభిమానాలకు శ్రీ నంబూద్రిపాద్ కృతజ్ఞతను తెల్లడించారు ప్రజాతంత్ర వాదులంతా కమ్యూనిస్టులతోనే వున్నారనే విశ్వాసాన్ని ఈ సహాయం మరింత ధృఢపరుస్తున్నదన్నారు కాంగ్రెసు, పి యస్ పి, ముస్లింలీగ్‌లతో కూడిన "నానా గోత్రీకుల కూటమి" కేరళ ఎన్నికల్లో ప్రజాతంత్రవాదుల చేతుల్లో ఓడిపోవడం తథ్యమని దేశమంతటా ప్రజాస్వామ్యవాదులు యిస్తున్న నైతిక సహాయం రుజువు చేస్తున్నదన్నారు.

ప్రధాని నెహ్రూ స్వయంగా అనేక సంవత్సరాలుగా కావాలంటున్న ప్రధానమైన ఆర్థిక తదితరవిధానాలను వమ్ముచేయడానికి కేరళలో ఏర్పడిన ఈ "నానాగోత్రీకుల కూటమి" సంసిద్ధమవుతోందని శ్రీ నంబూద్రిపాద్ వివరించారు

ఈనాడు అఖిలభారత కాంగ్రెసు బలమంతా, ధనిక వర్గాల ధనమంతా కేరళలో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఉపయోగించబడుతోంది కాని కార్మిక వర్గమూ, రైతాంగమూ, మధ్యతరగతి ప్రజలూ కమ్యూనిస్టుపార్టీకి అండగా వున్నారు అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు

శ్రీ నంబూద్రిపాద్ ఈవేళ రాత్రి విమానంలో బొంబాయికి బయలుదేరి వెడుతున్నారు

బ్రిటిష్ ప్రధాని ఇటలీ సందర్శన

లండన్, జనవరి 9

ఇటలీ ప్రభుత్వపు ఆహ్వానంపై బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ మార్చి 22, 24 తేదీల్లో రోమ్ వెళ్తున్నారని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్ కూడా ఆయనవెంట వెళ్తారు

పార్లమెంటు సభ్యుని మరణం

అహమ్మదాబాద్, జనవరి 9

కేంద్ర మాజీ రెవిన్యూమంత్రి శ్రీ మణిలాల్ చతుర్భాయ్ షా (ఎం పి), నేడిక్కడ ఆస్పత్రిలో మరణించారు

'అస్సాం - చైనా సరిహద్దున ప్రశాంతత ఏర్పడుతుంది'

శ్రీ నెహ్రూ ఆశాభావం

గౌహతి, జనవరి 9

ఎక్కువ అలజడిగానున్న అస్సాం, పాకిస్తాన్ సరిహద్దున నేడు ప్రశాంతత ఏర్పడిందనీ, చైనా, టిబెట్టులతో గల సరిహద్దు ప్రాంతంలో కూడ ప్రశాంతత ఏర్పడుతుందని ఆశిస్తున్నాననీ భారత ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు.

అస్సాం రాష్ట్ర రాజధాని నగరమైన గౌహాతికి ఐదుమైళ్ళ దూరంలో ఈనాడు బారాపానీలో, ఆ రాష్ట్రంలోకెల్లా పెద్ద హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకు శ్రీ నెహ్రూ శంకుస్థాపన చేశారు ఈ ప్రాజెక్టుకు 7 కోట్ల 8 లక్షల రూపాయల మొత్తం ఖర్చు అవుతుందని అంచనా. 1963 వ సంవత్సరం నాటికి ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అవుతుందని ఆశింపబడుతోంది

శ్రీ నెహ్రూ, రక్షణశాఖామంత్రి శ్రీ కృష్ణమీనన్‌లు నేడు మధ్యాహ్నం గౌహతి వచ్చారు శంకుస్థాపన సందర్భంలో శ్రీ నెహ్రూ యింకా యీ విధంగా ప్రసంగించారు

భారతదేశ ఈశాన్య ప్రాంతమైన అస్సాం నానా సంపదగల రాష్ట్రం ఆ రాష్ట్రం భారతదేశ సరిహద్దుకూడా ఈ అస్సాంరాష్ట్రానికి ఒకవైపున పాకిస్తాన్, మరోవైపున చైనా, టిబెట్టుల సరిహద్దులున్నాయి

భారత దేశ ఉత్తరసరిహద్దునగల చైనా, టిబెట్టు సరిహద్దులు కొంత ప్రమాదకరంగా తయారయ్యాయి కాబట్టి అస్సాంలోగాని, మరోచోటగాని సరిహద్దుల రక్షణచర్యలు తీసుకోవడం ముఖ్యం

అందుకొరకు మనం రోడ్లను, వార్తా సంబంధాలను నెలకొల్పడ మవసరం అనేక సమస్యలదృష్ట్యా అస్సాం రాష్ట్రానికి ప్రాముఖ్య మేర్పడింది అందువలన ఈ రాష్ట్రం అభివృద్ధిచెందాలి

ఈ ప్రాంతంలో ఏర్పడిన కొత్త బెదరింపులవలన, దేశం మానసికంగానూ, భౌతికంగానూ బలవత్తరం కావాలి అందుకు కష్టించి పని చేయడమూ, క్రమశిక్షణా అవసరం అందువలన ప్రజలు చిన్న చిన్న విషయాలపై తగవులు పడరాదు మనదేశంలో పెద్ద మార్పు రాబోతూంది తాపీగా జీవించాలనే సంతృప్తితో మనం ఉండలేం

మిత్రదేశాలు మనదేశానికి అప్పు రూపంలోనో, లేక ధనరూపంలోనో సహాయపడవచ్చు సహాయం చేస్తున్నందుకు మిత్రదేశాలకు మనం కృతజ్ఞులం కాని దేశమన్నది సర్వకాల సర్వావస్థలయందూ యితరుల సహాయంపై ఆధారపడి ఉండలేదు

భారతదేశానికి వ్యవసాయమూ, పరిశ్రమలూ అత్యంత ముఖ్యం వ్యవసాయం ఆధునాతనం కావాలి

శాంతియుత విధానానికే భారతదేశం కట్టుబడి ఉందంటే, దాని అర్థం, ప్రమాద మేర్పడినప్పుడు మనం పారిపోతామని కాదు అలాంటపుడు పెద్ద త్యాగానికైనా సిద్ధపడి మనం ప్రమాదాన్ని ఎదుర్కొంటాం కాని, దేశం నిర్మాణాన్ని ప్రజలే కాపాడవలసిఉంది

సైనిక శిక్షణావశ్యకత

ప్రజలు ప్రాంతీయ సైన్యంలో చేరి శిక్షణ పొంది సైనిక లక్షణాలను అలవరచుకోవాల్సి అవసరముంది సైన్యంలో మేధావులు చేరితే మంచిది ఇతర దేశాల్లో, అత్యవసరపరిస్థితి ఏర్పడినపుడు నిర్బంధ సైనిక సమీకరణ చేస్తారు భావిలో అట్లాంటి పరిస్థితిని ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం భావించడంలేదు కాని ప్రాంతీయ సైనికశిక్షణమాత్రం ముఖ్యం

కొత్తగా నిర్మించబోయే హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టును గురించి చెబుతూ శ్రీ నెహ్రూ ఈ విధంగా చెప్పారు

ఈ ప్రాజెక్టు నిర్మాణం వలన అస్సాంలో అనేక ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి వస్తుంది, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు

ఎముకలు కొరుక్కుతినే చలిలో కూడ, పెద్దప్రజాసమూహం హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టు శంకుస్థాపనానికి వచ్చింది

అసలే అస్సాంరాష్ట్రం అనేక సమస్యలతో సతమవుతూండే, ఈ మధ్య చైనా, టిబెట్టులతో సరిహద్దు సమస్య ఏర్పడి రాష్ట్రం మరింత చిక్కులకు లోనయిందని ముఖ్యమంత్రి శ్రీ బిమ్లా ప్రసాద్ చెప్పారు

శ్రీ నెహ్రూ షిల్లాంగువచ్చి, సివిల్ సైనికోద్యోగులతోనూ, కొండజాతుల శాసన సభ్యులతోనూ చర్చలు సాగించారు సరిహద్దు పరిస్థితిని గురించి శ్రీ నెహ్రూ చర్చించారని తెలుస్తోంది చర్చలు సాగినపుడు శ్రీ కృష్ణమీనన్ కూడ హాజరయ్యారు

అశ్వాన్ డామ్ నిర్మాణం ప్రారంభోత్సవం

కైరో, జనవరి 9

ఈజిప్ట్ లో నైలు నదిపై బ్రహ్మాండమైన అశ్వాన్ డామ్ నిర్మాణానికి నేడు ప్రారంభోత్సవం జరిగింది. ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ తొలి డైనమైట్‌ని ప్రేల్చి ఈ ప్రారంభోత్సవం జరిపారు.

"అశ్వాన్ డామ్ నిర్మాణానికి జరిగిన పోరాటంలోకూడా మీరు జయించార"ని ఆయన ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన వేలాది ప్రజలనుద్దేశించి అనగానే హర్షధ్వానాలు మిన్నుముట్టాయి

అశ్వాన్ డామ్ నిర్మాణం తొలిదశ సోవియట్ సహాయంతో జరుగుతూంది

నాజర్ ప్రారంభోత్సవం జరపగానే బ్యాండు వాయిద్యాలతో బుల్‌డోజర్లూ, [illegible] నిర్మాణ స్థలంలోకి ప్రవేశించి త్రవ్వకం ప్రారంభించాయి

"దేశం ఏకమత్యంతో ఉండి కృషి చేస్తే ఎంతటి మహత్తర కార్యాన్నయినా సాధించగలమనేందుకు ఈ అశ్వాన్ డామ్ నిర్మాణ కార్యక్రమం ప్రారంభం కావడం ఒకనిదర్శనం" అని నాజర్ తనప్రసంగంలో పేర్కొన్నారు దీక్షతో కృషి చేస్తే ఒక చిన్న దేశంకూడా పెద్దరాజ్యాల కవ్వింపు చర్యలను, దాడులనూ, దిగ్బంధాలనూ ఎదుర్కొని తన ఆశయాలను సాధించుకోగలదనే గుణపాఠాన్ని ఈ అశ్వాన్ డామ్ ఉదంతం ప్రపంచ రాజ్యాలకు, ముఖ్యంగా ఆసియా దేశాలకు చాటిచెబుతున్నదన్నారు

అశ్వాన్ డామ్ నిర్మాణానికి 38 కోట్ల 70 లక్షల ఈజిప్ట్ పౌనులు ఖర్చు అవుతుంది దీని నిర్మాణంతో ఏర్పడే రిజర్వాయరు ప్రపంచంలోని రిజర్వాయర్లన్నింటికన్న పెద్దదిగా ఉంటుంది చరిత్ర ప్రసిద్ధమయిన ఈజిప్ట్ పిరమిడ్ కన్నా ఈ డామ్ 17 రెట్లు పెద్దదిగా ఉంటుంది దీని నిర్మాణానికి ఏడేండ్లు పడుతుంది.

ముఖ్యమంత్రిగా హరిజనుడు

శ్రీ రామానందతీర్థ సంతోషం

హైదరాబాద్, జనవరి 8

స్వతంత్ర భారతంలో మొట్టమొదటిసారిగా హరిజనుడు ముఖ్యమంత్రి కావడం ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ విషయమని పార్లమెంటు సభ్యుడు శ్రీ రామానందతీర్థ (కాంగ్రెసు) నేడు శ్రీ సంజీవయ్య ఎన్నికపై వ్యాఖ్యానించారు

శ్రీ సంజీవయ్య ఎన్నికవల్ల, జాతిపిత గాంధీజీ లక్ష్యాలలో ఒకటి నెరవేరినట్లేనని ఆయన అన్నారు (వి వి)

తిరిగి భారత టెన్నిస్ ఛాంపియన్‌గా కృష్ణన్

న్యూఢిల్లీ, జనవరి 10

న్యూఢిల్లీలో జరుగుతూన్న భారత టెన్నిస్ ఛాంపియన్ షిప్పు ఫైనల్సులో, ఆసియా ఛాంపియన్, శ్రీ కృష్ణన్ నేడు స్వీడన్ దేశీయుడు స్కిమిడట్‌ను ఓడించి ఛాంపియన్ షిప్పును సాధించాడు గత సంవత్సరం కూడా భారత ఛాంపియన్ యితడే ఆట 68 నిముషాల్లో పూర్తయింది

కాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుడుగా శ్రీ సంజీవయ్యగారి ఏకగ్రీవ ఎన్నిక

శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గం రాజీనామా నేడే కొత్త ముఖ్యమంత్రి పదవీ స్వీకారం

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, జనవరి 10

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడుగా శ్రీ దామోదరం సంజీవయ్యగారు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు శ్రీ సంజీవయ్యగారి పేరును ప్రతిపాదించగా, కాంగ్రెస్ శాసనసభా పార్టీ కార్యదర్శి శ్రీ లక్ష్మీనరసయ్యగారు బలపరిచారు.

పార్టీ నాయకుని ఎన్నిక నిమిత్తం అసెంబ్లీ కమిటీ రూమ్‌లో నేటి వుదయం ఈ సమావేశం జరిగింది సమావేశానికి శ్రీ సంజీవరెడ్డి గారు అధ్యక్షత వహించారు

నాయకుడుగా ఎన్నికైన శ్రీ సంజీవయ్యగారు అభినందిస్తూ, పదవిలో వున్నంతకాలం అధికారాలను తన గుప్పెట్లోనే పెట్టుకొని వుండాలని శ్రీ సంజీవరెడ్డిగారు హితవుపలికారు తాను అధికారంలో వున్నపుడు కూడ ఇదే సూత్రాన్ని సదా పాటించాననే విషయం గుర్తుచేశారు

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు

కమ్యూనిస్టుపార్టీలో ఇప్పుడు నిస్పృహత ఏర్పడింది సంవత్సరంనుండి వారు సభలుకూడ పెట్టలేక పోతున్నారు వచ్చే పదేళ్ళలో తలఎత్తుకు తిరగగలరనే నమ్మకం వారికిలేదు

కాంగ్రెసుపార్టీ బాలారిష్టాల దశలో వుంది పదేళ్ళ తరువాత అదిబలపడవచ్చు కాంగ్రెసుకు ఎదురొడ్డి నిలవగల పార్టీ ఏదీ ఈ రాష్ట్రంలో లేదు ఒకవేళ కాంగ్రెసు ఎప్పుడైనా ఓటమి పొందితే, అంతరంగిక కలహాల వల్లనే కాంగ్రెసుపార్టీకి మంచి భవిష్యత్తు వుంది 1964 ఎన్నికలలో తేలికగా గెలుపొందగలదు ఎన్నికల ప్రచారం కూడ అవసరంలేదు

మరోసారి ముఖ్యమంత్రి కావడానికై తిరిగి వచ్చే ఉద్దేశం నాకు లేదు వచ్చే ఎన్నికలలో పోటీచేసే ఉద్దేశం కూడ నాకు లేదు వచ్చే ఎన్నికలలో కాళహస్తి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి వేరొక అభ్యర్థిని ఎన్నుకోండి నేను రాష్ట్ర రాజకీయాల నుండి దూరంగా వుండదలచుకొన్నాను

నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినందుకు నేను గర్విస్తున్నాను సంతోషిస్తున్నాను ఉన్నత శిరస్కుడనై నేను ఇక్కడినుండి వెళ్ళుతాను శాసన సభ్యులు అందరూ వచ్చే రెండేళ్లలో సరిగా మసలుకోవాలి ఆంధ్రలో సాధించిన ఐక్యత తాత్కాలికమైంది కాదు, ఆంధ్ర కాంగ్రెస్‌లో ఎలాంటి కీచులాటలు లేవు అని నేను చెప్పగా దానికి విలువుంటుందని శ్రీ సంజీవరెడ్డి గారు అన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకత్వపదవికి తాను ఎన్నికైన విషయం గుర్తుచేస్తూ, అది చాలా తీవ్రమైన పోటీ అని, అస్పృశ్య జాతీయుడు కాబట్టి శ్రీ సంజీవయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారని చెప్పారు

అంతకు ముందు కాంగ్రెస్ శాసన సభ పార్టీ శ్రీ సంజీవరెడ్డిగారి రాజీనామాను ఆమోదించింది

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు మాట్లాడుతూ, శ్రీ సంజీవరెడ్డి కేంద్రంలో వుండగా, ఆయనను బలహీనపరిచే పని ఏదీ జరగదని హామీ ఇచ్చారు ఆయన నిష్క్రమించుకోగా ఏర్పడిన ఖాళీని శ్రీ సంజీవయ్య సమర్థవంతంగా పూర్తి చేయగలరన్నారు అయితే నాయకత్వం గురుతర బాధ్యతలతో కూడుకొన్నదని చెప్పారు

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాట్లాడుతూ, ఒక హరిజనుని ముఖ్యమంత్రిగా ఎన్నుకొని, ఆంధ్ర తన అగ్రగామిత్వాన్ని నిలబెట్టుకొన్నదన్నారు శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ వేముల కూర్మయ్యగార్లు కూడ శ్రీ సంజీవయ్యను అభినందిస్తూ మాట్లాడారు అయితే కాంగ్రెస్ శాసనసభ్యుల అరుపులలో వారి మాటలు వినపడలేదు

శ్రీ సంజీవరెడ్డి రాజభవన్‌కు వెళ్లి గవర్నర్‌కు తన రాజీనామా అందజేయవలసివున్నందువల్ల, అభినందన ప్రసంగాలు తగ్గించివేయబడ్డాయి శ్రీ సంజీవయ్య ఆనందపారవశ్యంచెంది, పెద్దల ఆశీర్వాదాలను అందుకొన్నారు వారి అందరి సహకారాన్ని అర్థించారు ఈ సన్మానంలోనే తాను ఈ గురుతర బాధ్యతను స్వీకరించానన్నారు ఇది చరిత్రాత్మకమైన దినం ఇంతవరకు కొన్ని భేదాభిప్రాయాలు పొడసూపినా, ఎన్నిక, అందులోనూ ఒక హరిజనుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఆయన అన్నారు ఈ ఐక్యతనుసాధించడానికి ముఖ్య కారకుడైన శ్రీ సంజీవరెడ్డికి తన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ సంజీవయ్య

పార్టీ సభ్యులు శ్రీ సంజీవయ్యను పూలమాలలువేసి సత్కరించారు. శాసనసభ ఆవరణలో చేరిన పెద్ద జన సందోహం హర్షం వెల్లడించారు అందులో హరిజనులు, వెనుకబడిన జాతులవారు ఎక్కువగా వున్నారు

కొత్త ముఖ్యమంత్రి రేపు పదవీ స్వీకారం చేస్తారు.

శ్రీ సంజీవరెడ్డి రాజీనామా

హైదరాబాద్, జనవరి 10

ముఖ్యమంత్రి పదవి నుండి విరమించుకొంటున్న శ్రీ సంజీవరెడ్డి తన రాజీనామా, తనమంత్రివర్గ రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు అందజేశారు

కొత్తమంత్రివర్గం ఏర్పడేవరకు అధికారంలో వుండాలని గవర్నర్ కోరగా, శ్రీ సంజీవరెడ్డి అందుకు అంగీకరించారు

గవర్నర్ శ్రీ సంజీవయ్యను కూడ కలుసుకొన్నారు కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడంలో తనకు తోడ్పడవలసిందిగా కోరారు అందుకు శ్రీ సంజీవయ్య అంగీకరించారు

(వి వి)

శ్రీ సంజీవయ్య ఢిల్లీ పయనం

హైదరాబాద్, జనవరి 10

తన మంత్రివర్గంలో చేర్చుకోదలచిన సభ్యులను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సలహా పొందేనిమిత్తం శ్రీ సంజీవయ్య నేటి మధ్యాహ్నం విమానంలో ఢిల్లీ వెళ్ళారు ఆయన రేపే తిరిగి వస్తారు

తెలంగాణా ప్రభుత్వ ఉపాధ్యాయులకు కొత్త స్కేళ్ళు

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, జనవరి 9

1959 సంవత్సరాంతానికి అయిదు సంవత్సరాలకు తక్కువ సర్వీసు లేని తెలంగాణాలోని ప్రభుత్వ పాఠశాలోపాధ్యాయులందరికీ వేతన సంఘ సిఫార్సుల ననుసరించి నూతన స్కేళ్ళు అమలు జరుపబడతాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది ఈ ఉపాధ్యాయులు శిక్షణ పొందకపోయినా ఈ స్కేళ్ళు వారికి వర్తిస్తాయని ప్రకటించింది

అయితే అయిదుసంవత్సరాలకంటే తక్కువ సర్వీసువున్న ఉపాధ్యాయులకు, వారు 1964 ఆఖరుకు శిక్షణ పొందినట్లయితే, ఈనూతన స్కేళ్ళు వర్తిస్తాయి 1962 నాటికి వీరిశిక్షణ పూర్తిగాకపోతేమాత్రం వీరికి భవిష్యత్తులో యిచ్చే ఇంక్రిమెంట్లు ఆపివేయబడతాయి

వేతన స్కేళ్లు, వెయిటేజి విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం, తెలంగాణా ప్రాంతంలోని 16 వేలమంది మిడిల్ స్కూల్ ఉపాధ్యాయులకు లాభం కలుగనున్నది

ఈ విషయాన్ని నేడు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు పత్రికలవారికి తెలియజేస్తూ, రు 42-64 వేతనం పొందుతున్న 8 వేల 600 మంది మిడిల్ స్కూల్ (శిక్షణ పొందనివారు) ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళవల్ల లాభించనున్నదని చెప్పారు అలాగే రు 54 - 98½ స్కేళ్ళు పొందుతున్న మరో 7 వేల మంది ఉపాధ్యాయులు (మిడిల్ ట్రెయిన్డ్, శిక్షణపొందని మెట్రిక్యులేట్, ఇంటర్మీడియట్ ఉపాధ్యాయులు) కూడా లాభించనున్నారు

శిక్షణ పొందని మిడిల్ స్కూల్ ఉపాధ్యాయుడు, నూతన స్కేళ్ళు వర్తించేలోపు శిక్షణ పొందివున్నట్లయితే, రు 50-60 గ్రేడ్‌లో లెక్క వేయాలని వేతనసంఘం సూచించింది అలాగే శిక్షణపొందిన ఉపాధ్యాయులను, శిక్షణపొందని మెట్రిక్యులేట్, ఇంటర్మీడియట్ తరగతికిచెందిన ఉపాధ్యాయులను రు 45-124 గ్రేడ్‌లో, పై షరతులు ఆధారంగా వేయాలని కూడా సూచించింది

ట్రెయినింగ్ క్వాలిఫికేషన్‌ను నిలిపివుంచి, ఉపాధ్యాయులకు నూతన స్కేళ్ళు వర్తింపజేయాలని తెలంగాణా ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు వేతన సంఘసిఫార్సులకు వ్యతిరేకంగాకూడావారు ఆందోళన చేస్తూ వచ్చారు

ఉపాధ్యాయులు ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండాన్ని శ్రద్ధగా పరిశీలించామని, పైచెప్పిన నిర్ణయాలను తీసుకున్నామని మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

పోతే ఉపాధ్యాయులు వెలిబుచ్చిన మరికొన్ని యితర స్వల్పమైన కోర్కెలను గూర్చి ప్రభుత్వం యింకా ఆలోచిస్తోందని, త్వరలోనే ఒక నిర్ణయము తీసుకోబడుతుందని కూడా ఆయన అన్నారు

ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుని హర్షం

హైదరాబాద్, జనవరి 9

తెలంగాణా ప్రాంతంలోని తక్కువ జీతాలు పొందుతున్న కొన్ని రకాల ఉపాధ్యాయులకు క్వాలిఫికేషన్లతో నిమిత్తంలేకుండా వేతన సంఘ సిఫార్సులను అనుసరించి నూతన స్కేళ్ళను అమలు జరపడానికి అంగీకరించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘ అధ్యక్షుడు శ్రీ జి ముత్తారెడ్డి ప్రభుత్వాన్ని అభినందించారు ప్రభుత్వ నిర్ణయంవల్ల సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులు లాభించనున్నారని ఆయనొక ప్రకటనలో తెలియజేశారు

అయితే ప్రభుత్వం ఈ ఉపాధ్యాయులు వెలిబుచ్చిన అయిదు కోర్కెల లోను ఒక కోర్కెను, అందులోను సగభాగాన్ని మాత్రమే అంగీకరించిందని కూడా ఆయన అసంతృప్తి వెల్లడించారు మిగతా కోర్కెలపై కూడా ప్రభుత్వం సముచిత నిర్ణయానికి వస్తుందనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు (వి వి)

పశ్చిమ బెర్లిన్‌లో నాజీ వ్యతిరేక ప్రదర్శనలు

బెర్లిన్, జనవరి 8

ఇటీవల యూదులకు వ్యతిరేకంగా జరిగిన నాజీ సంఘటనలను నిరసిస్తూ వేలాది ప్రజలు నేటిరాత్రి పశ్చిమ బెర్లిన్‌లో బ్రహ్మాండమయిన కాగడాల ఊరేగింపు జరిపారు ఊరేగింపును మౌనంగా జరిపారు

పశ్చిమబెర్లిన్ యువజనసంఘాలు పిలుపునందుకొని ఈ ఊరేగింపు జరిగింది

ఊరేగింపులో అనేకులు క్రింది నినాదాలు వ్రాసిన పెద్ద పెద్ద పతాకాలు ప్రదర్శించారు

"యూదు వ్యతిరేకత తగదు" "నాజీ చిహ్నాలు గీయడం మానాల" "విశ్వవిద్యాలయాల్లో నాజీలుండరాదు"

అకాలీ నాయకుల అరెస్టు

అమృతసర్, జనవరి 9

నేడు పోలీసులు శ్రీ ఇందర్ సింగ్ ప్రీతంసింగ్ అను మరో ఇద్దరు అకాలీదళ ప్రముఖ నాయకులను సెక్యూరిటీ చట్టంక్రింద అరెస్టు చేశారు మతవిద్వేషాన్ని రెచ్చగొడుతున్నారనే నేరానికి వీరిని అరెస్టుచేశారు

అమృతసర్‌లో అకాలీదళం వారి కరపత్రాలు ప్రచురించే 6 ముద్రణాలయాలను పోలీసులు సీల్‌చేశారు.

ఈ ముద్రణాలయాల్లో మతవిద్వేషాన్ని రెచ్చగొట్టే వ్యంగ్యచిత్రాలు గల పోస్టర్లు, ఇతర కరపత్రాలు అచ్చవుతున్నవని పోలీసు అధికారులు తెల్లడించారు

ఈ కరపత్రాల పంపిణీ వల్ల నగరంలో మతవిద్వేషాలు రేగుతున్నాయనీ అందువల్ల అక్కడక్కడ ఘర్షణలు ప్రారంభమయ్యాయని అధికారులన్నారు

నిన్న అరెస్టయిన శిరోమణి అకాలీదళ కార్యదర్శి శ్రీ అజ్మీర్ సింగ్‌ను, జేబీ రాచ్‌పాల్ సింగ్‌ను, మరో యిద్దరు అకాలీ కార్యకర్తలను నేడు మేజిస్ట్రేటు ఎదుట హాజరుపరచారు

విమాన చోదకుల సమ్మె

రెండో రోజుకూడా కొనసాగింపు

బొంబాయి, జనవరి 9

భారత విమాన కార్పొరేషన్‌కు చెందిన 91 మంది విమాన చోదకులు నేడు రెండో రోజు కూడా సమ్మెను కొనసాగించడంతో విమాన సర్వీసు పూర్తిగా బంద్ అయింది ఈ కార్పొరేషన్ భారతదేశంనుండి బ్రిటన్, యూరప్, హాంకాంగ్, జపాన్, ఆస్ట్రేలియా, రష్యా, తూర్పు ఆఫ్రికాలకు విమాన సర్వీసును నడుపుతుంది

లండన్‌లో శ్రీ రాధాకృష్ణన్

లండన్, జనవరి 9

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఢిల్లీనుండి ఈవేళ విమానంలో లండన్ చేరుకున్నారు

ఆయన ఆరోగ్యకారణాలవల్ల వస్తున్నట్లుగా తనతో చెప్పారని లండన్ విమానాశ్రయోద్యోగి ఒకరు విలేఖరులతో అన్నారు

వికారి నామ సంవత్సర
పుష్య శుద్ధ
త్రయోదశి రా 12-28
మృగశిర పూర్తిగా.

విశాలాంధ్ర

సోమవారం 11-1-1960

కేరళ బిల్లులపై నిర్ణయం వాయిదా

కేరళ వ్యవహారాల్పై పార్లమెంటు నియమించిన సలహాసంఘం, కేరళ భూసంస్కరణల బిల్లుపైన, తదితర బిల్లుల పైన రాష్ట్రపతి తీసుకోవలసిన చర్యలను గురించి నిర్ణయం, ఎన్నికల అనంతరం కొత్త శాసనసభ ఏర్పడేవరకు వాయిదా వేసిందన్న వార్త, కేరళవ్యవహారాలను గమనించుతున్న వారెవరినీ ఆశ్చర్యపరచదు. కేరళపట్ల కేంద్ర మంత్రివర్గం, పరిపాలక ముఠా, అనుసరించుతున్న వివక్షలో ఒకభాగంగానే దీనినెంచవచ్చు సలహాసంఘంలోని కాంగ్రెసు సభ్యులు, ముఖ్యంగా కేరళ కాంగ్రెస్ వారు వ్యతిరేకించినందుననే ఏకాభిప్రాయం కుదరలేదు. దీని సాకుగా తీసుకొని బిల్లులు శాసనరూపం ధరించకుండా అడ్డుపరిచింది కేంద్ర ప్రభుత్వం.

కేరళ సహకార భూమి తనఖా బ్యాంకుల బిల్లు, కేరళ గిడ్డంగి బిల్లులను మాత్రం రాష్ట్రపతి శాసనం చేయవచ్చునని సలహాసంఘం సూచించింది. కాని ముఖ్యంగా జెన్మికరం రద్దు బిల్లు, కేరళ కోర్టుఫీజు - దావాల విలువ మదింపు బిల్లు, కేరళ వ్యవసాయ ఋణనివారణ (సవరణ) బిల్లు, కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లులను రాష్ట్రపతి శాసనం చేయడానికి సూచించ నిరాకరించింది సలహాసంఘం.

ఈ బిల్లులవల్ల రైతాంగానికి వ్యవసాయకూలీలకు, పేద ప్రజలకు కలిగే లాభాలు గుర్తెరిగడంవల్లనే భూస్వాములు, వడ్డీ వ్యాపారులు కంగారుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యవసాయ సంబంధాల బిల్లుకు సానుభూతి చూపుతున్నా, కేరళ కాంగ్రెస్ నాయకులు మాత్రం వ్యతిరేకించుతున్నారు.

ఇంతకూ ఈ బిల్లులు రాజ్యాంగ చట్టానికి గాని, కాంగ్రెసుసంస్థ ప్రకటించుకొన్న లక్ష్యాలకుగాని విరుద్ధమా? కాదు. కాంగ్రెసుసంస్థ, కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ చెప్పుకొనే ఆశయాలకు అనుగుణంగానే ఇవి ఉన్నాయి.

అయితే వీటిని హృదయపూర్వకంగా బలపరచి, వీటిని చట్టాలు గావించి అమలులోకి తేవడం కేరళ కాంగ్రెస్ నాయకులకు కేంద్రమంత్రివర్గానికీ ఇష్టం లేదు. అలా చేయడంవల్ల తాము ఎవరిపై ఆధారపడి ఉన్నారో ఆ భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, వ్యవసాయ కూలీలను పెద్దఎత్తున పనిలో పెట్టుకొనే యజమానులకు ఆగ్రహం కల్గుతుంది అయితే వీటిని బాహాటంగా తిరస్కరించే ధైర్యంలేక అందుచేతనే వాయిదా వేస్తూ వచ్చారు

జన్మికరం రద్దుబిల్లు రెండు ఏళ్ళుగా కేంద్రప్రభుత్వం ముందు పడివుంది ఋణనివారణబిల్లు ఒకటిన్నర ఏండ్లుగా పడివుంది. గత సంవత్సరం జూన్లో వ్యవసాయ సంబంధాల బిల్లు ఆమోదించబడింది.

అభ్యుదయకరమైన బిల్లులను ఈ సమయంలో చట్టాలుగా చేస్తే కమ్యూనిస్టులకు ఎక్కడ పలుకుబడి విస్తరించుతుందో అని భయం పోనీ తిరస్కరించితే, తమ వోట్లు పోతాయని పీసులాట. ఎనిమిది లక్షలమంది రైతులు, వ్యవసాయ సంబంధాల బిల్లును తక్షణం చట్టం చేయాలని మెమొరాండంపై సంతకాలుచేసి పంపారంటే, ఈ బిల్లుపై ప్రజలు ఎంత ఆతృతతో ఎదురుచూస్తూవున్నారో అర్థం కాగలదు అందుచేతనే వారిని కాదనే ధైర్యంలేక కేరళ బిల్లుపై నిర్ణయాన్ని పాలకపార్టీవారు ఎన్నికల తర్వాత వరకు వాయిదా వేశారు. అంటే అప్పటివరకూ ఈ బిల్లులు రాష్ట్రపతి ఆమోదముద్ర పడకుండా వుండిపోతాయి ‘దేవుడు మేలుచేసి’ తమ పార్టీ ఓడిపోకపోతే సరేసరి - లేదా వీటిని భూస్వాములు లక్షశ్యాంకర్లకు అనుకూలంగా మార్పించడానికి ముమ్మరంగా ప్రయత్నాలు చేసేందుకు అవకాశం ఎలాగూ వుంటుంది వారి ఆశ. కాని వారి ఆశలను కేరళ ప్రజలు అడియాస చేయగలరనే మా విశ్వాసం వల్లించే ఉదాత్త లక్ష్యాలనూ, ఆశయాలను ఆచరించవలసి వచ్చినపుడే వారివారి నైజం బయటపడుతుంది కేరళబిల్లులపై కాంగ్రెస్ వారి నిర్ణయంకూడా ఇదే ఋజువు చేస్తూవుంది

శుభాకాంక్షలు

ఆంధ్ర ఫిలిమ్ వాణిజ్య మండలి విజయవాడలో స్వంత భవనం ఏర్పరచుకొని గృహప్రవేశ మహోత్సవం జరుపుకొంటున్న ఈ సమయాన ఫిలిమ్ పరిశ్రమకు సంబంధించిన వారందరికీ ఇవే మా శుభాకాంక్షలు.

ఆంధ్ర ఫిలిమ్ పరిశ్రమ బాల్యావస్థ దాటి దేశంలో సముచితస్థానం వహించుతున్నందుకు ఆంధ్రులంతా గర్వించవలసినదే. చిత్ర నిర్మాణంలో భారతదేశంలో నాల్గవ స్థానాన్నే, థియేటర్ల సంఖ్య దృష్ట్యా మూడవ స్థానాన్ని వహించడమొక్కటే గాదు విశేషం దక్షిణదేశ చలనచిత్ర పరిశ్రమకు నేడున్న విశిష్టస్థానం సంపాదించి పెట్టడంలో ఆంధ్రుల పాత్ర ఎంతోవుంది మనకు సమర్థులైన నటీనటులు, దర్శకులు, రచయితలున్నారు. అందుచేతనే మన చిత్రాలలో పరాయి దేశాల ధోరణులను గుడ్డిగా అనుసరించడంగాక, కొంతవరకైనా సమకాలీన, సామాజిక ప్రతిబింబం కనపడుతూంది.

సినిమాకున్న ప్రచారశక్తి అద్వితీయం. దీనిని జాగ్రత్తగా వినియోగించుకున్ననాడే దేశానికి, జాతికీ క్షేమం. కేవలం వ్యాపార దృష్టితో, నీచ మనోవికారాలను రెచ్చగొట్టడం గాని, మౌఢ్య ప్రవృత్తులను పెంపొందించడంగానిగాక, మానవతా, సామాజిక సంక్షేమాన్నీ, దేశశ్రేయస్సునూ పురికొల్పే చిత్రాల నిర్మాణానికి పూనుకోవాలి

ఇందుకు చలనచిత్రనిర్మాణంలోని వివిధశాఖల, వ్యక్తుల సహకారం అవసరం చలనచిత్ర పరిశ్రమకు నేడున్న అవరోధాలను తొలగించుకొని, దేశ విదేశాలలోని ఉత్తమ చిత్రాల స్థాయిని మనం అందుకోవడమే గాక, అధిగమించాలని ఆశిద్దాం

ఫాసిస్టు కార్యకలాపాల ప్రమాదకర అంతరార్థం

సోవియట్ పత్రికల హెచ్చరిక

మాస్కో, జనవరి 9

“పశ్చిమ రాజ్యాల్లో ఈనాడు స్వస్తిక్ గుర్తులను చిత్రించబూనుకుంటూన్న నాజీ యస్ యస్ గూండాలూ, వారిలాగానే ఆలోచిస్తున్న ఇతరులూ, రేపు అణురాకెట్లను ప్రయోగించి యూరప్కి తిరిగి స్వస్తిక్ బానిసత్వాన్ని తెచ్చిపెట్టడానికి కూడా ప్రయత్నించగల”రని సోవియట్ ప్రభుత్వ పత్రిక ‘ఇజ్వెస్తియా’ నేడు హెచ్చరించింది. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణాన్ని తిరిగి తీవ్రమొనర్చి ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడమే ఈ ఫాసిస్టు కార్యకలాపాల లక్ష్యమని ‘ప్రావ్దా’ పత్రిక ఖండించింది.

‘ఇజ్వెస్తియా’ పత్రిక ఇంకా ఇలా అన్నది

యూరప్ని తిరిగి ‘స్వస్తిక్ బానిసత్వం’ కిందికి తేవడంలో నాజీలు కృతకృత్యులయితే, అప్పటికి రాజకీయ పొరపాట్లను గురించి ఆలోచించుకుని కూడా ప్రయోజనముండదు ఆ నాజీలు ఒక్క తూర్పువైపుకే (సోవియట్ వైపు) మాత్రమే దండెత్తుతారులే అని ఆత్మసంతృప్తిపడడం శుద్ధ వెర్రితనం అవుతుందికూడా

“రెండవ ప్రపంచయుద్ధం ముగిసినది మొదలు పశ్చిమ రాజ్యాలు అనాలోచిత, ప్రమాదకర విధానాలను అనుసరిస్తూవచ్చాయి ఏమాత్రం దూరదృష్టి లేకుండా అవి పశ్చిమ జర్మనీలో మిగిలిఉన్న ఫాసిస్టుశక్తుల, సైనికతత్వ, అవశేషాలను నిర్మూలించడానికి నిరాకరించాయి దీని దుష్ఫలితమే ఇప్పుడు పశ్చిమ జర్మనీలో ఫాసిస్టు కార్యకలాపాలు ఇలా తిరిగి ప్రారంభంకావడం”

‘ప్రావ్దా’ వ్యాసం

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ‘ప్రావ్దా’ తన వ్యాసంలో ఇలా రాసింది

“ప్రచ్ఛన్న యుద్ధాన్ని తిరిగి రెచ్చగొట్టి, ప్రజల మనసులను విషపూరితం చేయడమే ఈ రోత పుట్టించే ఫాసిస్టు కార్యకలాపాల లక్ష్యం

“ప్రస్తుతం అంతర్జాతీయ ఉద్రిక్తత కొంత తగ్గుముఖం పట్టింది ఈ తగ్గుదలకు వ్యతిరేకంగానే ఈ ఫాసిస్టు కార్యకలాపాలు ప్రారంభమయాయి అభివృద్ధినిరోధకులయిన పశ్చిమ జర్మనీ పాలకవర్గ ప్రయోజనాలకు ఈ కార్యకలాపాలు అనుగుణమయినవి

“పశ్చిమ జర్మనీ పత్రిక అయిన ‘ఫ్రాంక్ ఫర్టర్ రుండ్స్చౌ’ వ్యాఖ్యానించినట్లు, పశ్చిమ జర్మనీ పునరాయుధధారణకు నిర్ణయం జరిగిననాడే, మునుపటి హిట్లరు సైనికాధికారులకు తిరిగి స్వేచ్ఛ ఇచ్చిననాడే, ప్రభుత్వ శాఖల్లోకి మునుపటి నాజీలకు స్థానం ఇచ్చిననాడే ఫాసిస్టు శక్తులు తిరిగి తలెత్తడానికి బీజం పడింది

“ఫాసిస్టు శక్తులు నేడు తమ కార్యకలాపాలను నిర్నిరోధంగా సాగించుకుంటూ ఉంటే పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఏమీ చేయకుండా కూర్చోవడం వింత విషయం ఏమీ కాదు”

వివిధదేశాల్లో నాజీ కార్యకలాపాలు

యూరప్లో వివిధ దేశాల్లో నాజీ కార్యకలాపాలను గురించి వార్తలు వెలువడ్డాయి

స్వీడన్లో మాల్మో అనేచోట ఒక యూదు ప్రార్థనాలయం ద్వారం దగ్గర ఎరుపూ, నలుపూ స్వస్తిక్ గుర్తులుగల ఒక బాకుని ఎవరో వుంచారు “స్వీడన్ వదిలిపొండి-లేక చావును వరించండి” అని రాసిపెట్టిన కాగితంపైని ఆ బాకుని ఉంచారు

ఇటలీ, పోర్చుగల్, బెల్జియం, డెన్మార్క్, కెనడా, మొరాకో, హాంకాంగ్ దేశాల్లో నాజీ కార్యకలాపాలు సాగినట్లు వార్తలందాయి

న్యూయార్క్లో యూదు ప్రార్థనాలయాలవద్ద అదనపు పోలీసు కాపలాలను ఏర్పాటు చేశారు

ఇజ్రాయెల్ ఆందోళన

వివిధ దేశాల్లో యూదు వ్యతిరేక ఫాసిస్టు కార్యకలాపాలు ప్రారంభమయినందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వం తన ఆందోళనను తెలుపుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి లేఖ పంపించింది. బ్రిటిష్ ప్రభుత్వం దీనిని పరిశీలిస్తున్నట్లు లండన్ వార్త

ప. జర్మనీ మంత్రిగా యూదు హంతకుడు

హేగ్, జనవరి 9

రెండవ ప్రపంచ యుద్ధం రోజుల్లో నాజీలు సాగించిన యూదు హత్యాకాండలో పాల్గొన్నందుకు ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో కాందిశీకుల శాఖ మంత్రిగా ఉన్న ప్రొఫెసర్ థియొడార్ ఓబెర్లాండర్పై, మునుపు నాజీ ప్రతిఘటనపోరాటాలకు నాయకత్వం వహించినవారితోకూడిన ఒక అంతర్జాతీయ కమిషన్ నేడు హేగ్ నగరంలో విచారణజరిపింది 1941లో పోలెండులోని లెంబర్గ్ నగరంలో 2,400 మంది పోలెండు యూదులను నాజీలు మూకుమ్మడిగా చంపినప్పుడు, ఆ హత్యాకాండలో ఓబర్లాండర్ కూడా పాల్గొన్నారని ఇప్పుడొక అభియోగం వచ్చింది దానిమీదట ఈ అంతర్జాతీయ కమిషన్వారు ఈవేళ ఆయనను రెండున్నర గంటలసేపు విచారించారు ఈ విచారణ అనంతరం ఓబెర్లాండర్ ఒక పత్రికతో ముఖం కప్పుకొని కారులో ఎక్కి వెళ్ళిపోయాడు

కేరళ అభ్యర్థుల నికర జాబితా

వివిధ నియోజకవర్గాలలో పోటాపోటీలు

తిరువనంతపురం, జనవరి 9

కేరళలో ఫిబ్రవరి 1 న జరగబోయే ఎన్నికలలో ఆయా నియోజకవర్గాలలో పోటీచేస్తున్న వివిధ పార్టీ అభ్యర్థుల నికర జాబితాను కొంతవరకు నిన్న ప్రచురించాం మిగతావి ఇప్పుడు ప్రచురిస్తున్నాం.

కొట్టాయం జిల్లా

ఈ జిల్లాలోని 12 నియోజకవర్గాలలోను ఒక్క దేవికుళం నియోజకవర్గాన్ని మినహాయించి మిగతా అన్నిచోట్ల ఉపసంహరణలు పూర్తి అయ్యాయి దేవికుళంలో మొత్తం 15 మంది అభ్యర్థిపత్రాలను దాఖలు చేశారు

ఈ జిల్లాలో 7 నియోజకవర్గాల్లో కమ్యూనిస్టు, కాంగ్రెసు పార్టీలకు సరాసరి పోటీలుజరుగుతాయి మరొక స్థానానికి కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్రునితో కాంగ్రెసు అభ్యర్థి పోటీ పడుతున్నాడు ఇంకొకచోట పి ఎస్ పి అభ్యర్థికి కమ్యూనిస్టు అభ్యర్థితో సరాసరి పోటీజరుగుతుంది

ఒక్క ద్విసభ్య నియోజకవర్గమైన దేవికుళంను మినహాయించి మిగతా చోట్ల వివరాలివి

కొట్టాయం ఎన్ రాఘవకురూప్ (కమ్యూ), ఎం పి గోవిందన్ నాయర్ (కాం), జార్జి ఇసాక్ (స్వ)

వైక్కోం శ్రీనివాసన్ క్రిష్ణన్ (కమ్యూ), పవిత్రన్ మాధవన్ (కాం)

కుతుతురుతి ఉమాదేవి అంతర్జనం [కమ్యూ], అబ్రహాం చుమ్మార్ [కాం]

కంజిరపల్లి ముస్తఫా కమాల్ [క బ స్వ] కె టి థామస్ [కాం]

వరఘూర్ పురుషోత్తమన్పిళ్లె [కమ్యూ], వేలప్పన్ పరమేశ్వరన్ [కాం]

చెంగనచ్చేరి ఎ ఎం కళ్యాణకృష్ణన్(కమ్యూ), భాస్కరన్ నాయర్ (కాం)

మీనాచిల్ జాకోబ్ చెరియన్ (కమ్యూ), చాకో థామస్ (కాం)

ఎట్టుమనూర్ సంకున్నిమీనన్ (కమ్యూ), జార్జిజోసెఫ్ పొడిపర (కాం), కె ఎఫ్ మరియన్ (స్వ - కె ఎస్ పి)

పులియన్నూర్ టి. వి ఉలహన్నన్(కమ్యూ), జోసెఫ్ చాఝిత్ (కాం)

పూంజార్ కుమారమీనన్ (క) టి ఎ థామస్ (కాం)

పుతుపల్లి ఎం థామస్ (క) పి సి చెరియన్ (కాం)

కోజికోడ్ (కాలికట్) జిల్లా

ఈ జిల్లాలో 17 నియోజకవర్గాల నుంచి 18 మందిని ఎన్నుకోవాలి ఇప్పుడు రంగంలో 37గురు అభ్యర్థులు కమ్యూనిస్టులు 11, 7 గురు క బ. స్వతంత్రులు, 8 మంది లీగు, 6 గురు కాంగ్రెసు, 4 పి ఎస్ పి, ఒకటి జనసంఘంవారు పోటీ పడుతున్నారు ద్విసభ్య నియోజకవర్గమైన వైనాడు పూర్వం కన్ననూరుజిల్లాలో వుండేది దీనినిపుడు కోజికోడ్ జిల్లాలో కలిపారు ఇక్కడ ఎంతమంది నికరంగా పోటీపడేది రేపటికిగాని తెలియదు

ఈ జిల్లాలో ఒక్క కోజికోడ్ ఒకటవ నియోజకవర్గం మినహాయించి మిగత అన్నిచోట్లా కమ్యూనిస్టులకు, కాంగ్రెసు-పి ఎస్ పి, లీగు కూటమికి సరాసరిపోటీవుంది కోజికోడ్ ఒకటిలో కమ్యూనిస్టు, కాంగ్రెసు, జనసంఘాలు పోటీలో వున్నాయి

ఈ 37 గురు అభ్యర్థులలో 17 గురు మాజీ శాసనసభ్యులు

తిరు. బావకుట్టిహాజీ (కమ్యూ), బావహాజీ (లీగు)

తనూర్ నదుకండి మహ్మూద్ కోయ (కమ్యూ) సి హెచ్ మహమద్ కోయ (లీగు)

కుట్టింపురం పి ఆర్ కిన్హి క్రిష్ణన్ (కమ్యూ), కె హెచ్ సీతి సాహెబ్ (లీగు)

తిరురంగడి కోయకున్ని నహాహాజీ (క స్వ), అవుకాదేరు కుట్టినహా (లీగు)

మంపురెం సాధు ఫీ అహమద్ కుట్టి (కమ్యూ), కె హసన్గని (లీగు)

మంజెరి (ద్విసభ) జనరల్ - సి వి చెక్కట్టిహాజీ (క బ స్వ), పి పి ఉమేర్కోయ (కాం), రిజర్వు- పి అచ్యుతానందన్ (కమ్యూ), కె చందాయన్ (లీగు)

కుందొత్తి కోముకుట్టి మౌలవి (క బ స్వ), అహమద్ కుట్టికరస్కర్ (లీగు)

కోజికోడ్ (1) కల్లాత్ కృష్ణన్ (కమ్యూ), శ్రీమతి ఒ టి శారదకృష్ణన్ (కాం), ఎం. కరుణాకరన్ (జ సం)

కోజికోడ్ (2) ఎ అప్పు (కమ్యూ), పి కుమారన్ (కాం)

చెనయూర్ పి సి రాఘవన్ నాయర్ (కమ్యూ), ఎ బాలగోపాలన్ (కాం)

కున్నమంగళం కె చాతున్ని (కమ్యూ), శ్రీమతి లీలాదామోదర మీనన్ (కాం)

కొడువల్లి ఎం వి అలికోయ (కమ్యూ-స్వ) ఎం గోపాలకుట్టి నాయర్ (కాం)

బాలుస్సెరి కె కలందన్కుట్టి (కమ్యూ-స్వ) ఎం నారాయణ (పి ఎస్ పి)

క్వలండి కె రామకృష్ణన్ (క బ స్వ), పి ఎస్ కున్హిరామ నంబియార్ (పి ఎస్ పి)

పెరంబ్ర. ఎం కుమారన్ (కమ్యూ), పి కె నారాయణన్ నంబియార్ (పి ఎస్ పి)

బడగర ఎం కె కేలు (కమ్యూ), ఎం కృష్ణన్ (పి ఎస్ పి)

నదపురం సి హెచ్ కణరన్ (కమ్యూ), హామీదాలి షామ్నాడ్ (లీగు)

మిగతా నియోజకవర్గాలు రేపటి సంచికలో

క్విలన్ జిల్లా

ఈ జిల్లాలో వున్న 12 నియోజకవర్గాలనుంచి 14 గురి ఎన్నుకోవాలి దీనికి 48 మంది అభ్యర్థులు— కమ్యూనిస్టులు 14 (వీరిలో ఒక స్వతంత్ర) 8 కాంగ్రెసు, 13 ఆర్ ఎస్ పి, 6 పి ఎస్ పి, 7 గురు ఎటూ చెందని స్వతంత్రులు పోటీ చేస్తున్నారు

ప్రస్తుతపరిస్థితి ప్రకారం ఈ జిల్లాలో ఒక సీటుకు కమ్యూనిస్టు, పి ఎస్ పి లకు సరాసరి పోటీవుంటుంది 7సీట్లకు ముక్కోణపు పోటీవుంటుంది 3సీట్లకు నలుగురు చొప్పున ఒక సీటుకు ఐదుగురు చొప్పున పోటీ వుంది

క్విలన్ పి కె సుకుమారన్ (కమ్యూ), ఎ ఎ రహీం (కాం), టి కె దివాకరన్ (ఆర్. ఎస్ పి), టి మాలిక్ (స్వ)

త్రికదవూర్ (జనరల్) వి గంగాధరన్ (క బ స్వ), పి ఎం స్టెఫెన్ (కాం), ఆర్ ఎస్ ఉన్ని (ఆర్ ఎస్ పి), రిజర్వుసీటు ఎస్ సి నానూ (కమ్యూ), టి కృష్ణన్ (కాం), ఎమ్ కె చంద్రశేఖరశాస్త్రి (ఆర్ ఎస్ పి)

ఎరవిపెరూర్ పి రవీంద్రన్ (కమ్యూ), కె ఎస్ భాస్కర్ పిళ్ళై (పి ఎస్ పి), టి ఎమ్ విశ్వంభరన్ (ఆర్ ఎస్ పి) మహ్మద్ బషీర్(స్వ)

కొట్టారకర ఇ చంద్రశేఖరన్ నాయర్ (కమ్యూ), దామోదరన్ పొట్టి (పి ఎస్ పి) కె రామచంద్రన్ నాయర్ (ఆర్ యస్ పి), లూకోస్ జార్జి (స్వ)

చాదయామంగళం వేలియ భార్గవన్ (కమ్యూ), అబ్దుల్ మజీద్ (పి ఎస్ పి), టి ఎమ్ ప్రభా (ఆర్ ఎస్ పి)

కన్నత్తూర్ జనరల్ సీటు పి ఆర్ మాధవన్పిళ్ళై [కమ్యూ], జి చంద్రశేఖరపిళ్ళై [కాం], పి రాఘవన్ పిళ్ళై [ఆర్ ఎస్ పి] పి సి లాజర్ [స్వ] రిజర్వుసీటు పి సి ఆదిత్యన్ [కమ్యూ], సి సి ప్రసాద్ [పి ఎస్ పి] ఎ చంద్రన్ [ఆర్ ఎస్ పి], కె ఎస్ కృష్ణశాస్త్రి [స్వ], కుంజుకుంజూ [స్వ],

కాయంగపల్లి అబ్దుల్ రజాక్ [కమ్యూ], కె కుంజుకృష్ణన్ [కాం], బేబీజాన్ [ఆర్ ఎస్ పి]

కృష్ణాపురం జి కార్తికేయన్ [కమ్యూ], పి కె కుంజు [పి ఎస్ పి]

పత్తనపురం ఎన్ రాజగోపాలన్నాయర్ (కమ్యూ), బాలకృష్ణపిళ్ళై (కాం), ఎన్ కృష్ణపిళ్ళై (ఆర్ ఎస్ పి), కొచికుంజు (స్వ)

పునలూర్ కె కృష్ణపిళ్ళై (కమ్యూ), ఆమ్ ఎస్ సతీ భాయి [కాం], అచ్యుతన్ పిళ్ళై [ఆర్ ఎస్ పి]

పత్తనంతిట్ట కె కె నాయర్ (కమ్యూ), హరీష్ చంద్రన్ నాయర్ (పి ఎస్ పి), గోపినాథపిళ్లై (ఆర్ ఎస్ పి)

రన్ని ఇ ఎమ్ థామస్(కమ్యూ), వ్యాలాఇడికుల్లా (కాం), కె జి జార్జి (ఆర్ ఎస్ పి)

(సశేషం)

ఖర్గపురంలో రైల్వే కార్మిక ఉద్యమం

పేకమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా

ఖర్గపురం, జనవరి 9

పేకమిషన్ సిఫార్సులకు ఖర్గపురం రైల్వే కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఎ ఐ ఆర్ ఎఫ్ అనుబంధింపబడ్డ “సౌత్ ఈస్టరన్ రైల్వే మెన్స యూనియన్” వారు రెండు రోజులలోనే దాదాపు పదివేల నిరసన బ్యాడ్జీలు అమ్మారు వాటిపై “పని గంటలు పెంచకూడదు”, “రిట్రెంచిమెంట్ చేయకూడదు”, “జీవన వ్యయాన్ని బట్టి జీతాలు పెంచాలి” వగైరా నినాదాలు వ్రాయబడ్డాయి పట్టణంలో ప్రతిచోటా పెద్దపెద్ద పోస్టర్లు అతికించబడ్డాయి.

ఇదే సందర్భంలో సౌత్ ఈస్టరన్ రైల్వేమెన్స్ యూనియన్ సభ్యత్వం బాగా పెరిగింది మాన్యువల్ కార్మికులు, మినిస్టీరియల్ స్టాఫ్ అధిక సంఖ్యలో సభ్యులుగా చేరారు పేకమిషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా రెండువారాలు జరిగిన కార్యక్రమంలో ఇది ఒకభాగం తమ కోర్కెల సాధనకై ఇంత ఉత్సాహాన్ని, కృతనిశ్చయాన్ని కార్మికులు ఇదివరకు ఎప్పుడూ ప్రదర్శింపలేదు

స్థానిక “గిరి మైదానం”లో జనవరి 12 వ తేదీన పెద్ద బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్నారు సభకుముందు గొప్ప ఊరేగింపుకూడా జరుపుతారు (వి వి)

చీరాలలో రైల్వే బ్రాంచి వార్షికోత్సవం

చీరాల, జనవరి 10

దక్షిణ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, విజయవాడ సౌత్ బ్రాంచి 8 వ వార్షిక మహాసభ నేటి ఉదయం చీరాలలో ప్రారంభమైంది 50 మంది ప్రతినిధులు వచ్చారు

200 మంది కార్మికులు రైల్వే స్టేషన్ నుండి ఊరేగింపుగా మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటరువరకు వచ్చారు కార్మిక నాయకులు శ్రీ సి హెచ్. శివరామశర్మ, వై. సుందరమూర్తి, వి వి రమణ, ఎం మోజెస్, ఎస్ వి ఎస్ ఆర్ ఆంజనేయులు ఊరేగింపుతో కలసివచ్చారు

సోవియట్ విద్యావేత్తల బృందానికి బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ చావన్ స్వాగతం చెప్పారు

కేరళ కమ్యూనిస్టు ఎన్నికల నిధికి ఆంధ్రనుండి విరాళాలు

రాజమండ్రి, జనవరి 10

రాజమండ్రి జట్లలేబరుయూనియన్ అనుబంధ కార్మికులు, ధాన్యం పాకల కొట్లు వద్ద పనిచేయు జట్టు కార్మికులు కేరళ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల నిధికి రు 32 లు పంపించారు

పెద్దపల్లి

పెద్దపల్లినుండి రు 36 లు విరాళం పంపించారు

దాతల పేర్లు శ్రీయుతులు ఎ. వైకుంఠం రు 5, కటన్హోటల్ 5, యం వి రమణారెడ్డి 8, చంద్ర మెడికల్ స్టోర్ 2 లు, వై రాజేశం రు 2 లు రూపాయి చొప్పున ఇచ్చినవారు ఎ గోవర్ధన్, కన్న రాజేశం, కన్న శంకరయ్య, రామిడి వెంకటనారాయణ, యం ఎ అజీజు, ఎ వోదెలు, వి ఆర్ వీరు, రావి రాజయ్య, ముల్కనూరి బుచ్చయ్య, బి శంకరయ్య, నార్ల లక్ష్మయ్య, ఎ లక్ష్మయ్య, యం కోదండరామిరెడ్డి, హెచ్ రాంరెడ్డి, పి రాజమల్లు, శేషయ్య

కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎల్. శామరావుగారు రు 25 లు వసూలుచేసి పంపించారు విరాళాల వివరాలు పి వీరచంద్రం, రు 5, వెన్నంపల్లి శంకరయ్య రు 5, కె పాపయ్య 2, యంసాని కయిలాసం 2, బి లింగయ్య 3, విజయ లక్ష్మీవిలాస్ 3, అల్లె రాజేశం 2, వై రాజయ్య 2, రూపాయి చొప్పున ఇచ్చినవారు గాండ్ల రాజమల్లు, ఎస్ రాజకల్లు, పి రాజేశం, యం వీరయ్య, ఆచారి, బనిషిలాల్, యాద వెంకయ్య, పి ఓంకారి, గవురిశెట్టి చంద్రమౌళి 0-4-0, మొలమిడి చంద్రయ్య 0-8-0, కె చంద్రయ్య 0-4-0, వేలుపుల మల్లయ్య 0-8-0, సుంకర అగయ్య 0-8-0, రాములు 0-4-0, టి రాజేశం 0-4-0, డి చంద్రయ్య రు 0-8-0

పానుగోడు

నల్గొండజిల్లా హుజూరునగరు తాలూకా పానగోడు గ్రామ కమ్యూ కమ్యూనిస్టుశాఖ వైపునుంచి రు 62 లు పంపించారు

శ్రీయుతులు అనుమాల లింగయ్య రు 10, గోపగాని మట్టయ్య 10, షేక్ మన్సూరలి 5, బోడ అప్పయ్య 5, బోడ శీతరాంరెడ్డి 2, అల్లుపల్లి వీరయ్య 2, అందె సోమయ్య 2, చింతకుంట్ల వెంకటరెడ్డి 2 కె గోపాలం 1, దాసరి భిక్షం 1, బత్తిని కాశయ్య 1, మందపాటి కొండలరాజు 1, సుందరి నారాయణ 1, సర్దారు 1, కందిబండ చినసారాయణ 1, ఎమ్ జోగయ్య 1, డి రాంరెడ్డి 1, ఎ శీతరాములు 1, యస్ బక్కయ్య 1, బి రాజు 1, బి వీరయ్య 1, ఎస్ ముత్తయ్య 1, యమ్ సత్యనరయ్య 1, జి యస్ రావు 1, టి సోమయ్య 1, యస్ వెంకయ్య 1, సోములు 1, పి సూర్యంరాజు 1, పి వెంకట్రాజు 1, చిల్లర వసూళ్లు 2-12-0 లు

కొల్లాపురం

కొల్లాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు కుప్పనూరు వేముల వెంకటశెట్టి రు 10 పంపించారు

సీతారామపురం

బందరు తాలూకా సీతారామపురం వాస్తవ్యులు శ్రీ యం జనార్ధనరావు 2-8-0, పి నారాయణరావు 2-8-0 పంపించారు

ఇందుకూరుపేట

నెల్లూరుతాలూకా ఇందుకూరుపేట నుండి రు 71-12-0 లు పంపించారు

దాతలు ఇందుకూరుపేట క్లాత్ మర్చంటువారు రు 8, మైలర్సుఅసోషియేషన్వారు 10, గోళ్ళ గంగయ్య రు 5, పెరుమాళ్ళు బుజ్జయ్య 5, మంగిలిపూడి సుందర్రావు 5, పున్నగిరి వెంకటరమణయ్య 3, బోయిపాటి రంగయ్యనాయుడు 3, యాదూరు పోలయ్య 2, కె రామచంద్రారెడ్డి రు 2, కాటూరు నాగయ్య 3, రావి చినవెంకయ్య 2, పి వెంకట్రావు 2 రూపాయి చొప్పున ఇచ్చినవారు ఆవురాతి చెంచయ్య, నెల్లూరు రమణయ్య, నెల్లూరు భాస్కరసింగ్, నెల్లూరు బాలాజీసింగ్, అబ్దుల్ జబ్బార్సాహెబ్, కె రాధాకృష్ణయ్య, కె రామచంద్రారెడ్డి, వి పేరారెడ్డి, కె కొండయ్య, పల్లం వెంకటేశం, తిరకాల రామయ్య, వి సుబ్రహ్మణ్యం, యర్రంరెడ్డి కాంతమ్మ, పడాల రంగనయ్య, పల్లబోతుల నరసింహం, మర్రి రమణయ్య, పెరుమాళ్ళు గోపాలయ్య, వదిరి బ్రహ్మయ్య, మాచా భకుని శంకరయ్య నెల్లూరు గురుమూర్తి 1-50, హుండీలద్వారా వసూలు1-25

మాచవరం

బాపట్లతాలూకా మాదవరం వ్యవసాయ కార్మిక సంఘంవారు రు 40 లు పంపించారు

వివరాలు ముస్లిం సెంటురు రు 10, రైలుపేట రు 10, హరిజనవాడ రు 20

నాగపూరు

మహబూబ్నగర్ జిల్లా నాగర్ కర్నూలు తాలూకా నాగపూరు గ్రామ కమ్యూనిస్టు శాఖవారు రు 10 లు పంపించారు

దేవపల్లిగ్రామ శాఖను డిగగొలు పంపించారు

హైదరాబాద్లో మందుల పరిశ్రమ

రష్యన్ల సహాయంతో

హైదరాబాద్, జనవరి 9

సోవియట్ యూనియన్ సహాయంతో హైదరాబాద్లో నెలకొల్పనున్న మందుల ఉత్పత్తి ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన వివరాలు తయారవుతున్నాయి ఈ ఫ్యాక్టరీకి రు 8 కోట్ల 50 లక్షలఖర్చు అవుతుంది

తొమ్మిదిమంది నిపుణులతోవున్న సోవియట్ ప్రతినిధివర్గమొకటి మొన్న నిక్కడికివచ్చి, ఫ్యాక్టరీ నిర్మాణ స్థలాన్ని సందర్శించారు ప్రతినిధి వర్గానికి శ్రీ వాలచెక్ నాయకుడు వీరితోపాటు భారత ప్రభుత్వ పారిశ్రామిక సలహాదారుడు శ్రీ ఎస్ శ్రీనివాసన్, మందుల అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ బి పాలు కూడా యిక్కడికి వచ్చారు

రష్యన్లు నెలకొల్పనున్న ఈ మందుల ఫ్యాక్టరీ సంవత్సరానికి 900 టన్నుల మందులు తయారు చేస్తుంది ఈ ఫ్యాక్టరీలో 1700 మందికి ఉద్యోగ వసతి వుంటుంది ఫ్యాక్టరీ నిర్మాణఖర్చులో రష్యన్ ఋణసహాయం 2 కోట్ల 80 లక్షల మేరకు వుంటుంది రష్యన్ ప్రతినిధివర్గం ఫ్యాక్టరీ నిర్మాణ విషయమై పూర్తి నివేదికను అందించిన తరువాతనే ఫ్యాక్టరీ ఎక్కడ నెలకొల్పాలనే విషయమై తుది నిర్ణయం తీసుకోబడుతుంది

ఈ ప్రతినిధివర్గంవారు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతో చర్చలు జరిపారు

భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ

జూన్ నుండి భోపాల్లో ఉత్పత్తి ప్రారంభం

భోపాల్, జనవరి 9

భోపాల్లో ఇప్పుడు నిర్మిస్తున్న భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీలో ఈ సంవత్సరం జూన్ నుండి ఉత్పత్తి ప్రారంభమవుతుందని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సారంగపాణి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు మన దేశంలో ఇలాంటి ఫ్యాక్టరీస్థాపించడం ఇదే మొదలు

దీనికి రు 20 కోట్లు ఖర్చు అవుతాయని మొదట్లో అంచనా వేశారు కాని రు 48 కోట్లు ఖర్చు అవుతాయని ఇప్పుడు అంచనా వేస్తున్నారు ఈ ఫ్యాక్టరీలో సాలీనా రు 6 కోట్ల 25 లక్షలు విలువచేసే పరికరాల ఉత్పత్తి చేయాలని మొదట్లో అనుకొన్నారు ఇప్పుడు దీనిని రు 25 కోట్లకు పెంచడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది

సత్వర పారిశ్రామికీకరణదృష్టిలో వుంచుకొని, మొదట్లో అనుకొన్నట్లు మూడు దశలుగా కాకుండా, ఒకే దశలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేయాలని నిశ్చయించారు ఈ ఫ్యాక్టరీలో సాలీనా రు 50 కోట్ల విలువచేసే విద్యుత్ పరికరాలు ఉత్పత్తి అవుతాయని అంచనా దాదాపు 85 వేల మంది కార్మికులకు ఇందులో ఉద్యోగం లభిస్తుంది

1958 లో ఇతర దేశాలనుండి మన దేశానికి దాదాపు రు 25 కోట్ల విలువచేసే భారీవిద్యుత్ పరికరాలు దిగుమతి అయినాయి ద్వితీయ ప్రణాళిక ముగిసే సరికి ఇది రు 80 కోట్లకు పెరుగుతుందని అంచనా దీనిని దృష్టిలో వుంచుకొని భోపాల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి పెంచాలని, ఇలాంటి ఫ్యాక్టరీలు మరి ఒకటి, రెండు త్వరలోనే నెలకొల్పాలని నిశ్చయించారు

భారత - పశ్చిమ పాక్ సరిహద్దు సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 9

భారత - పశ్చిమ పాకిస్థాన్ సరిహద్దు సంప్రతింపులు నేడు తిరిగి ప్రారంభమైనాయి ఇరువైపుల భద్రతా సైన్యాల సలహాకోసం ఉద్దేశింపబడ్డ ప్రాథమిక నిబంధనలకు తుదిరూపం ఇచ్చినట్లు తెలిసింది

ప్రతినిధులు దాదాపు మూడు గంటలసేపు సంభాషణలు జరిపారు సమావేశానంతరం లెఫ్టినెంట్ జనరల్ షేక్ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ను కలుసుకొన్నారు తరువాత ఆయన తన ప్రతినిధివర్గంతో పాటు తాజమహల్ సందర్శనార్థం ఆగ్రాకు వెళ్లారు వారు నేటి సాయంకాలమే ఇక్కడికి తిరిగి వస్తారు

సరిహద్దు సంప్రతింపులు రేపు చండీగర్లో జరుగుతాయి

ఆంధ్రా ఫిలిం ఛాంబర్ భవన ప్రారంభోత్సవ అనుబంధం

ANDHRA FILM CHAMBER OF COMMERCE VIZIAWADA

ఆంధ్రా ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సు

MOULIS

నూతన భవన ప్రారంభోత్సవానికిప్రముఖులశుభాకాంక్షలు



శ్రీ రాధాకృష్ణ

విజయవాడలో ఆంధ్ర ఫిల్ము వాణిజ్యమండలి నూతన భవన ప్రారంభోత్సవ సందర్భంలో ఉపరాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలను తెలుపుతూ ఈ క్రింది సందేశాన్ని పంపారు

ఆంధ్రప్రదేశ్‌లో ఫిల్ము పరిశ్రమ విజయవంతం కావాలని ఆశిస్తున్నాను

శ్రీ కేస్కర్

కేంద్ర సమాచారమంత్రి శ్రీ బి వి కేస్కర్ ఈ క్రింది సందేశాన్ని పంపారు

విజయవాడలో ఫిల్ము వాణిజ్య భవనం నిర్మించడం ముదావహం

మీ వాణిజ్యమండలి సమర్థవంతంగా బాగా పనిచేస్తుందని ఆశిస్తున్నాను

మీకు నా శుభాకాంక్షలు

లోక్‌సభ స్పీకర్

లోక్‌సభ స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఈ క్రింది సందేశాన్ని పంపారు

„ఫిల్ము వాణిజ్య కార్యకలాపాలను సాగించేందుకుగాను మీరు స్వంత భవనం నిర్మించుకున్నందుకు నా శుభాకాంక్షలు మన ప్రజల సాంస్కృతిక జీవనంపై ఫిల్ము పరిశ్రమ యించుమించుగా గుత్తాధికారాన్ని సంపాదించింది ఫిలిం పరిశ్రమాధిపతుల భుజస్కంధాలపై గురుతర బాధ్యతలున్నాయి మనదేశ ఉత్సాహాన్ని పెంపొందించడంగాని, లేదా పాడుచేయుశక్తి ఫిలిం పరిశ్రమాధిపతుల్లో ఉంది ఆంధ్ర ఫిల్ము వాణిజ్య మండలి బాధ్యతను గుర్తిస్తుందనీ, ఫిల్ము పరిశ్రమ సాంస్కృతిక ప్రమాణాలను పెంచేందుకై ప్రభుత్వంతో సహకరిస్తుందని ఆశిస్తున్నాను

శ్రీ వి శాంతారాం

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ వి శాంతారాం అభినందనలు తెలుపుతూ, శ్రీ నాగిరెడ్డిని గౌరవించడం సమంజసమని పేర్కొన్నారు

• ఫిలిం ప్రొడ్యూసర్ శ్రీ మంగరాజుగారు శుభాకాంక్షలను పంపారు

వివిధ ప్రముఖులు

ఆంధ్ర ఫిల్ము వాణిజ్య నూతనభవన ప్రారంభోత్సవ సందర్భంలో పశ్చిమ బెంగాల్ గవర్నరూ, ఉత్తరప్రదేశ్ గవర్నరూ, కేరళ గవర్నరూ, కేంద్ర ఆహార మంత్రీ, కేంద్ర సరఫరా మంత్రీ, కేంద్ర కమ్యూనిటీ డెవలప్‌మెంటు ఉపమంత్రీ, ఆంధ్రశాసన పరిషత్తు అధ్యక్షులూ, ఉపాధ్యక్షులూ, ఆంధ్రప్రదేశ్ న్యాయశాఖా మంత్రీ, దేవాదాయమంత్రీ, కాఫీబోర్డు చైర్మన్ శ్రీ తెన్నేటి విశ్వనాధం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్, శ్రీ యన్ జి రంగా (యం పి) శ్రీ లంక సుందరం, తమ శుభాకాంక్షలను పంపారు

శ్రీ బి. యన్. రెడ్డి

ప్రముఖ దర్శకుడు శ్రీ బి ఎన్ రెడ్డి ఈ క్రింది విధంగా శుభసందేశాన్ని పంపారు

ఆంధ్ర ఫిల్ము వాణిజ్యమండలి స్వంతభవనాన్ని నిర్మించుకోవడం ముదావహం. నూతన భవన గృహప్రవేశంతో బాటుగా, భారత ఫిల్ము ఫెడరేషన్ సమావేశం జరగడం మరింత ముదావహం. తెలుగు ఫిల్ము వ్యాపార విజయానికి వాణిజ్యమండలి తీసుకునే చర్యలు జయప్రదం కావాలని ఆశిస్తున్నాను

విజయా ప్రొడక్షన్స్ అధినేత శ్రీ బి నాగిరెడ్డి ఈ విధంగా సందేశం పంపారు

ఆంధ్ర ఫిల్ము వాణిజ్యమండలి స్వంతభవనం నిర్మించుకున్నందుకు సంతోషం

ఈ భవన నిర్మాణం వలన, ఫిల్ము పరిశ్రమాధిపతుల్లో గల ఐక్యత ద్యోతకమవుతూంది ప్రస్తుత పరిస్థితుల్లో ఫిల్ముపరిశ్రమలో సంబంధంగలవారందరూ ఐక్యతావశ్యకతను గుర్తించడం సంతోషం

భారత ఫిల్ము ఫెడరేషన్ సమావేశం ఈ నూతన భవనంలో సమావేశం కావడం మరింత ముదావహం ఈ శుభ సమయంలో ఆంధ్ర ఫిల్మువాణిజ్య మండలి కార్యకలాపాలు జయప్రదమవుగాక

ఆంధ్ర ప్రదేశ్ లో ఫిలిమ్ పరిశ్రమచరిత్ర

భారతదేశంలో సముచితస్థానం వహిస్తున్న చలనచిత్రాల భవిష్యత్తు

శ్రీ కె. నరసయ్య బి. యస్. సి

ఆంధ్ర ఫిలిమ్ వాణిజ్య సంస్థ భవన ప్రారంభోత్సవ సందర్భంలో ఫిలిమ్ పరిశ్రమ చరిత్ర తెలుసుకోవడం అవసరం అత్యంత అనామక స్థితినుండి ఈ ఫిలిమ్ పరిశ్రమ ఎన్నో అవరోధాలనుదాటి, ఈనాటి ఉన్నతదశకు పెరిగింది లక్షమందికి ఈనాడు ఉద్యోగం కల్పించింది పరిశ్రమ మూడుకోట్ల ప్రజలకు వినోదం కల్గించుతోంది రాష్ట్ర ప్రభుత్వానికి వినోదపుపన్నురూపేణా 70 లక్షల రూపాయల ఆదాయం సంపాదించిపెడుతూంది. కేంద్ర ప్రభుత్వానికి ఆదాయపుపన్ను రూపేణా ఎంతో పెద్దమొత్తాన్ని సమకూర్చిపెడుతోంది.

ఆంధ్రలో ఫిలిమ్ పరిశ్రమ మొదట టూరింగ్ సినిమా దశలో వుండేది 1901 ప్రాంతాలలో క శే ఆర్ వెంకయ్యగారు టూరింగ్ సినిమాలను నిర్వహించారు ఆయనకు లాభం వచ్చిందో రాలేదో తెలియదు కాని ఆయన కృషిచూచి ఉత్సాహంపొంది మలబార్, బెంగాల్ వారు కూడా ఈ వ్యాపారంలో దిగారు దీనిఫలితంగా కొద్దికాలంలోనే ఆంధ్రప్రదేశ్ నలుమూలలా టూరింగ్ సినిమా గుడారాలు తాత్కాలిక సినిమాహాలులూ వెలిశాయి వీటిలో "సైలెంట్" సినిమాలు చూపించేవారు

విజయవాడలో శ్రీ పోతిన శ్రీనివాసరావు, బందరులో శ్రీ పి వి దాసు, ఏలూరులో శ్రీ మోతే కృష్ణారావు, విశాఖపట్టణంలో శ్రీ జి కె మంగరాజు, కాకినాడలో శ్రీ సి పుల్లయ్య, బళ్ళారిలో శ్రీ గోపాలరావు, రాజమండ్రిలో శ్రీ నిడమర్తి సూరయ్య పంతులుగార్లు ఈ పరిశ్రమకున్న భవిష్యత్తును గుర్తించి ఆశాభావంతో కృషిచేశారు 1921-25ల మధ్య ఎంతోడబ్బువ్యయంచేసితమతమ పట్టణాలలో శాశ్వతమైన సినిమాహాల్సును నిర్మించారు వీటివల్లవారికి మొదట్లో లాభాలు రాకపోయినా వారీ వ్యాపారంలో ప్రవేశించడంవల్ల దానికి కొంత ప్రతిష్ట ఏర్పడింది 1928-29 లలో చాలాధాన్యపు గిడ్డంగులు సినిమాహాల్సుగా మార్చబడ్డాయి దాదాపు 69సినిమాథియేటర్లు నిర్మించబడ్డాయి సినిమాహాల్సు నిర్మాణంలో ఎలెక్ట్రిక్స్ ఇంజనీర్లు, ఇతర సినిమాయంత్ర సప్లయి దారులు చాలా సహాయపడ్డారు

శ్రీ బి. నాగిరెడ్డి
నూతన భవన ప్రారంభకులు

మొదటి తెలుగు టాకీ

టాకీలతో సినిమాలో ఒక విప్లవం

శ్రీ అజిత్ బోస్
అ భా ఫి. ఫెడరేషన్ అధ్యక్షులు

వచ్చింది శ్రీ హెచ్ యం రెడ్డి మొదటి తెలుగు ఫిల్మునుతీశారు అది "భక్తప్రహ్లాద"

1931-42 సంవత్సరాల మధ్య తెలుగుఫిలిమ్ పరిశ్రమఎంతో అభివృద్ధి చెందింది 1935 వరకు చిత్రాలన్నీ పౌరాణికాలే మొదటి సాంఘిక చిత్రం "ప్రేమవిజయం" శ్రీ హెచ్ యం రెడ్డి మరొక సాంఘిక చిత్రం "గృహలక్ష్మి" తీశారు గూడవల్లి రామబ్రహ్మంగారు "మాలపల్లి", "రైతుబిడ్డ"చిత్రాలనుతీసి మార్గదర్శకులయ్యారు

అప్పట్లో ఆంధ్రలో స్టూడియోలు లేవు అందుచే నిర్మాతలు కలకత్తా కొల్హాపూర్‌లు వెళ్ళి చిత్రాలు నిర్మించేవారు 1936 లో నిడమర్తి సోదరులు "దుర్గాసినీటోన్" అనే పేరుతో స్టూడియో నిర్మించారు కాని అవసరమైన సామాగ్రి, మనుష్యులు కొరవడిన ఫలితంగా దానిని మూసివేయవలసివచ్చింది

1937 లో ఆంధ్రాసినీటోన్‌ను విశాఖపట్నంలో కీ॥ శే॥ గొట్టుముక్కల జగన్నాధరాజుగారు నిర్మించారు "జయదేవ" చిత్రాన్ని ఇక్కడ నిర్మించారు కాని తర్వాత ఈ స్టూడియోకూడా మూసివేయబడింది

శ్రీ సి. హెచ్ పూర్ణచంద్రరావు ఛాంబర్ ప్రథమ అధ్యక్షులు (1953)

సినిమా చిత్రనిర్మాణాకివసరమైన యంత్రాలు, లేబరేటరీలు, ముడిఫిలిమ్‌లకు మద్రాసు దక్షిణాదికంతకూ కేంద్రమవడంతో, చిత్రనిర్మాతలు కూడా మద్రాసుకు చేరారు తెలుగు నటులుకూడా మద్రాసులో నివాసమేర్పరచుకొన్నారు ఆవిధంగా మద్రాసు తెలుగు ఫిలిమ్ నిర్మాణానికి కూడా కేంద్రమయింది

మీర్జాపురం రాజాగారు శోభనాచల స్టూడియోను నిర్మించారు తర్వాత స్టార్ కంబైన్స్,వాహిని, భరణి,రోహిణి మున్నగు స్టూడియోలు వెలిశాయి.

యుద్ధకాలంలో

యుద్ధంమూలంగా ఫిలిమ్ ఎగ్జిబిటర్లు 1941 లోనే ఇబ్బందిపడుతూ వచ్చారు తగిన 'స్పేరుపార్ట్స్' దొరికేవి కావు ఫిలిమ్ ప్రొడ్యూసర్లకుకూడా యుద్ధ ఫలితంగా చిక్కులేర్పడ్డాయి ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోసాగాయి ఫిలిమ్ సామాగ్రి దిగుమతి కష్టమైపోయింది తెలుగు చిత్రాలు డబ్బు చేసుకొంటున్న సమయంలోనే, చిత్రనిర్మాణానికి ఈ విధంగా యుద్ధంవల్ల ఇబ్బంది ఏర్పడింది

1943 జూలై 17 న ప్రభుత్వం ఫిలిమ్ కంట్రోల్ ఏర్పరచింది. దానివల్ల తెలుగు ఫిలిమ్ పరిశ్రమ ఉత్పత్తికి దెబ్బతగిలింది అందుచే సంవత్సరానికి 11 చిత్రాలకు బదులు 6 చిత్రాల చొప్పునే తెలుగుచిత్రాలు నిర్మింపబడ్డాయి

1945 లో కంట్రోల్ తీసివేసినా 1949 వరకు తెలుగు చిత్రపరిశ్రమ కోలుకోలేదు 1949 లో 5 చిత్రాలు నిర్మింపబడగా 1950 లో 19 చిత్రాలు నిర్మింపబడ్డాయి

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం సినిమా పరిశ్రమ చాలా అభివృద్ధి చెందింది అనేక కొత్త థియేటర్లు వెలిశాయి. కొత్త ప్రొడ్యూసర్లు బయలుదేరారు పరిశ్రమకు పెట్టుబడిపెట్టేవారు డిస్ట్రిబ్యూటర్లూ వచ్చారు మద్యనిషేధ ఫలితంగా సినిమాల రాబడి కొంతవరకు హెచ్చింది సినిరాష్ట్ర నిర్మాణంతో ఈ పరిశ్రమకు తగు హోదా లభించింది. ఆంధ్రదేశంలోని ఫిలిమ్ పరిశ్రమ ప్రయోజనాలను చూసేందుకు 1953 జనవరిలో ఆంధ్ర ఫిలిమ్ వాణిజ్యమండలి ఏర్పడింది ఫిలిమ్ పరిశ్రమలో ఉన్న యిబ్బందులను తొలగించడానికి ప్రభుత్వదృష్టికి తెచ్చారు ఇపుడిపుడే ప్రభుత్వం ఈ యిబ్బందులను తొలగించడానికి పూనుకొంది

ప్రజల అభిరుచికి అనుగుణంగా సినిమా ప్రదర్శకులు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రొడ్యూసర్లు, వ్యాపారం కొనసాగించ ప్రారంభించారు

ఆంధ్రరాష్ట్రావతరణ తర్వాత, మాలలో పెట్టుబడిపెట్టడం లాభదాయకంగా కన్పించింది

మద్రాసులోనే ఇంకాఎక్కువగా చిత్ర నిర్మాణం జరుగుతున్నా ఆంధ్ర తెలుగుచిత్రపరిశ్రమ దేశంమొత్తంమీద ప్రముఖస్థానం వహించింది. ఉత్పత్తిలో నాల్గవస్థానం వహించినా, మార్కెటింగ్ విభాగంలో మూడవదిగా వుంది పెట్టుబడికూడా హెచ్చింది.

(మిగతా 4 వ పేజీలో)



ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదిగారిచే ఆంధ్రా ఫిలిం చేంబర్ ఆఫ్‌కామర్స్‌వారి భవన శంకుస్థాపన 20-8-56

శుభాకాంక్షలు
ఆంధ్రా ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్,
విజయవాడలో
చరిత్రాత్మకమైన
నూతన భవన ప్రారంభోత్సవ
శుభ సమయమున
హృదయపూర్వక శుభాకాంక్షలు అందచేయుచూ,
ఆంధ్ర ఫిలిం పరిశ్రమ సేవలో వారికి సర్వ
విధాల విజయం చేకూరాలని కోరుచున్నాము.
శారదా ఫిలింస్, మద్రాసు

29 సంవత్సరములనుండి ఆంధ్ర ఫిలిం పరిశ్రమకు ఎగ్జిబిటర్సుగా, ప్రొడ్యూసరు, అత్యధిక తెలుగు చిత్రములకు డిస్ట్రిబ్యూటర్సుగా శ్రీ జి. కె. మంగరాజుగారి మార్గదర్శకత్వాన సేవ చేసిన
ది పూర్ణా పిక్చర్సు
ప్రయివేట్ లిమిటెడ్
విజయవాడ, సికింద్రాబాదు, గుంతకల్, మద్రాస్, వైజాగ్‌వారు
ఆంధ్రా ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు
వారికి తమ భవననిర్మాణమును విజయవంతంగా నిర్మించి ప్రారంభోత్సవం జరిపించుకొన్న శుభ సమయమున సమర్పించు అభివందనలు
రాబోవు పూర్ణావారి తెలుగు చిత్రములు
శ్రీకృష్ణ రాయబారం, మగవారి మాయలు దేవసుందరి సహస్రశిరచ్ఛేద అపూర్వచింతామణి దొంగజగ్గడు అడవిజింటో పునఃప్రవేశం, దీపావళి, నదిక్(పూర్తిపంచరంగులు) కన్నకొడుకు లక్ష్మీప్రొడక్షన్స్ నెం 2 జల్సారాయుడు మహాభారతం

ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు
నూతన భవన ప్రారంభోత్సవ
శుభ సమయమున మా హృదయపూర్వక
శుభాకాంక్షలు
ఇట్లు
విజయ టాకీస్
విజయవాడ

శుభాకాంక్షలు
నేడు విజయవాడలో
ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు
తమ నూతన భవన ప్రారంభోత్సవ శుభ సమయమున
మా హృదయపూర్వక శుభాకాంక్షలు సమర్పించుచున్నాము
ఇట్లు
ప్రసాద్ పబ్లిసిటీస్
అడ్వర్‌టైజింగ్ పబ్లిసిటీ, కమ్మర్షియల్ ఆర్ట్సు వగైరా
88. త్యాగరాయ రోడ్ - మద్రాస్ - 17

ఆంధ్రా ఫిలిం చేంబర్ ఆఫ్ కామర్స్
నూతన భవన ప్రారంభోత్సవ
శుభ సమయంలో మా
హృదయపూర్వక శుభాభినందనలు
అంజలీ పిక్చర్సు
మద్రాసు.

ప్రస్తుత ఫిలిం పరిశ్రమ సమస్యలు

రచయిత శ్రీ కె వి గంగ్వాల్
(ఫిలింఛాంబర్ ప్రస్తుత అధ్యక్షులు)

ఏ యితర పరిశ్రమలోకన్నా, ఆకర్షణీయంగా ఉండే యీ చలనచిత్ర పరిశ్రమలో ఉన్నవారం తక్కువ కాలమే ఈ పరిశ్రమలో ఉంటామే ననుకున్న క్షణాలు లేకపోలేదు రెండు దశాబ్దాలక్రితం ప్రఖ్యాతి చెందిన నిర్మాతలపేర్లు ఇప్పుడు కన్పించవు; జ్ఞాపకముండవు అనేక సమస్యలూ, అనిశ్చిత పరిస్థితులూ ఉండికూడ, ఈ చలనచిత్ర పరిశ్రమ సజీవంగా ఉండడమేగాక నానాటికి అభివృద్ధి పొందుతూంది సమస్యా పూర్వకంగా ఉన్న ఈచలనచిత్ర పరిశ్రమను గురించి పరిశీలిద్దాం

యావద్భారతదేశంలోనూ, ముఖ్యంగా దక్షిణ భారతంలోనూ, 'తారాగణం సమస్య' ఎంత తీవ్ర సమస్యగా ఉందో ఉదాహరణగా చెబుతున్నాను కొత్త ముఖాలూ, కొత్త ముఖాలన్నమాట ప్రతిచోటా విన్పిస్తుంది కాని, ప్రధాన పాత్రలకు కొత్త నటులనో, కొత్త నటీమణులను ఎన్నుకొనడానికి ఎంతమంది నిర్మాతలు సాహసించారు? దక్షిణ భారత చలనచిత్రపరిశ్రమలో ఈమధ్య కాలంలో కొత్త నటులుగాని, నటీమణులుగాని అమాంతంగా తారాపథానికి వెళ్ళిన ఉదాహరణలు ఏమంతలేవు ఒకవేళ యీ విషయంలో ఏ నిర్మాతయినా, కొత్తవారికి స్థానమిస్తే, అతడానటుణ్ణో, నటినో తారాపథానికి తీసుకు వెళ్ళలేకపోవడమేగాక, ఆ చిత్రం కూడ పెద్ద విజయం పొందలేదు

ఉత్తర భారతంలో వలెగాక, దక్షిణ భారతంలో చలన చిత్రపారిశ్రామికులకు సాహసం కొరవడింది వారికిగల వనరుల దృష్ట్యా, కొంతమంది నిర్మాతలకు కొత్త నటీనటులను ప్రవేశ పెట్టగల స్తోమత ఉంది పెట్టుబడిదారుల, డిస్ట్రిబ్యూటర్ల వరతులను పలుకుబడిగల నిర్మాతలధిగమించవచ్చు శ్రీయుతులు శాంతారాం, యస్ ముఖర్జీ, సత్యజిత్ రాయ్ వంటి వారలు దక్షిణాదిలో అవసరం

కొత్తవారిని ప్రవేశ పెట్టాలన్న ఉత్సాహంతో ఆర్థికంగా బలహీనంగా ఉన్న నిర్మాతలు, గత అనుభవాన్ని పరిశీలించక, సరైన 'స్క్రిప్టు సెట్టుచేయక' వారికి అనువైన పాత్రలివ్వకుండా, కొత్త నటీనటులను ప్రవేశపెట్టడంవలన ఆ చిత్రాలు అపజయం పొందడం తరచుగా జరిగింది

కొత్తముఖాలను ప్రవేశపెట్టేందుకై చలనచిత్ర పరిశ్రమ నాయకులు సంయుక్తంగా కృషిచేస్తేతప్ప, తారల సమస్య యథాతథంగానే ఉండిపోతుంది తారలసమస్య ఇంచుమించు చిత్రపరిశ్రమను సంక్షోభానికి గురిచేసింది

మరో చిత్రమేమంటే, ముడిఫిల్ము కంట్రోలున్నా, నిర్మింపబడుతున్న చిత్రాల సంఖ్య పెరుగుతోంది పర్మిట్లు సంపాదించడానికయి సంస్థలు చీలి, భాగస్వాములు కొత్తసంస్థలేర్పరచడం జరుగుతోంది.

గతంలో ఫిలిం పరిశ్రమ ఉచ్చదశలో ఉన్నప్పటికన్నా, నేడు దక్షిణాదిలో అన్ని భాషల్లోనూ వచ్చిన చిత్రాల సంఖ్య ఎక్కువ దక్షిణాదిలో ప్రస్తుతం వివిధ దశల్లో నిర్మాణంలో వున్న చిత్రాలు సుమారు 268 పరిశ్రమలోనికి కొత్తవారు రావాల్సిందనే మనం కోర్తాం కాని చిత్రపరిశ్రమలో కొత్తగా ప్రవేశించేవారు చాలిన పెట్టుబడితో దిగి, పరిశ్రమను నిలబెట్టాలని కోరుతున్నాం కొత్తనిర్మాతల్లో చాలమంది చిత్ర నిర్మాణానికి చాలవరకితరులపై ఆధారపడి ఉండడమూ, ముఖ్య పెట్టుబడిదారులపైనా, డిస్ట్రిబ్యూటర్ల పైనా ఆధారపడుతున్నారని చెప్పడానికి విచారపడుతున్నాను.

ప్రముఖ నటీనటులను వ్రేళ్ళమీద లెక్కించవచ్చు వందలాది నిర్మాతలు ఆ నటీనటుల వద్దకు వెళ్లినప్పుడు సహజంగా వారెక్కువమొత్తాన్ని కోర్తారు. చలనచిత్ర నిర్మాణపు బడ్జెట్టులో నూటికి యాభై, అరవైశాతము నటనటులకే ఖర్చవుతుంది. తెలుగు చిత్ర నిర్మాత, 4, 5 లక్షల రూపాయలకు తక్కువయ్యే విషయంగురించీ, తమిళ చిత్రనిర్మాత 6, 7 లక్షలకు తక్కువయ్యే విషయంగురించి ఆలోచించే పరిస్థితిలేదు. అంత ఎక్కువ ఖర్చును భాక్సేందుకు, చిత్రాలకు సరిపడిన మార్కెట్టు ఏది?

దానిఫలితం ఏమంటే, 59 సంవత్సరంలో దక్షిణాదిన విడుదలైన చిత్రాలన్నింట్లో, 12 చిత్రాలకు మాత్రమే నిర్మాణ ఖర్చులకు మించి ఆదాయం వచ్చింది

కాబట్టి ఈ దుస్థితినుండి బయటపడేందుకు మనందరం ఆలోచించాలి పరిశీలనకై ఈ దిగువ సూచనలను చేస్తున్నాను.

కొత్తనటీనటుల కొరకు కృషి చేయాలి యిట్టికృషి నేటి పరిశ్రమాభివృద్ధికత్యంతావశ్యకం కొత్త నటీనటులకై ఆయా ప్రాంతాల్లో ప్రాంతీయ సంఘాలద్వారా కృషి జరగాలి ప్రవీణులైన న్యాయమూర్తుల సిఫారసు ననుసరించి కొత్త నటీనటుల నెన్నకోవాలి ఆ తర్వాత, ఛాంబర్సు నియమించిన న్యాయమూర్తులచే, కొత్తనటీనటు తుది ఎన్నికజరుగుతుంది

చిత్ర నిర్మాణ ఖర్చు పొదుపుగా చిత్ర నిర్మాణం సాగాలి నటీనటులూ, సాంకేతిక ప్రవీణుల ప్రమాణాన్నిబట్టి, వారికిన్యాయమైనదరుకుంచెల్లించే పద్ధతి ఉండాలి చిత్రం విజయవంతమయితే, నిర్మాత లాభాల్లో ప్రముఖ నటీనటులకు కొంత యిస్తారు

ముడిఫిల్మ కంట్రోలు రద్దు కావాలి. కంట్రోలు వలన చలన చిత్రపరిశ్రమకులాభంకంటే, నష్టమే ఎక్కువ జరిగింది నీలగిరిలో ముడిఫిల్ము ఫ్యాక్టరీ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధపడ్డాన్నందుకు సంతోషం కార్బన్లు, ప్రొజెక్టర్లూ, ఆర్కులాంపుల, ఫ్యాక్టరీలను మనదేశంలో నెలకొల్పాలి సాంకేతిక శిక్షణ సాంకేతిక రంగంలో, భారతదేశం చాల వెనకబడి ఉంది. సాంకేతిక శిక్షణ నిమిత్తం కొన్ని కేంద్రాలను స్థాపించాలి. చిత్ర నిర్మాణంలో, డిప్లొమాలుగల వారు మాత్రమే పనిచేసేటట్లు చూడాలి విదేశాల్లో, శిక్షణకై ఛాంబర్సు కొంతమంది టెక్నీషియన్లకు స్కాలర్‌షిప్పు లివ్వాలి

చిత్ర నిర్మాణానికి నిర్మాత కావడానికినిర్మాతవద్దఉండవలసినకనీస పెట్టుబడిని నిర్ణయిస్తూ ఛాంబర్సు నిబంధనలేర్పాటు చేయాలి ప్రతి నిర్మాత అనుమతి కొరకు చాంబర్సుకు దరఖాస్తుచేయాలి చాంబర్సు సిఫార్సు చేసినవారికేప్రభుత్వంలైసెన్సు లివ్వాలి

ఆర్థికసమస్య ఫిల్ము పరిశ్రమకు ఆర్థికసమస్యే మూలం. చలనచిత్ర పరిశ్రమలో ఉన్నవారిని ప్రభుత్వమూ, ప్రజలూ విశ్వసించరనే చెప్పాలి 1951 సంవత్సరంలోనే ప్రభుత్వ రంగంలో 'ఫిల్ము ఫైనాన్సు కార్పొరేషన్' స్థాపించాలని ఫిల్ము దర్యాప్తు సంఘం సూచించింది ఆ పథక మింత వరకూ కాగితంమీదనే ఉండిపోయింది అటువంటి ఫైనాన్సు కార్పొరేషన్లను స్థాపించాలని ప్రభుత్వాలపై చాంబర్సు తీవ్రంగా ఒత్తిడి తేవాలి.

'ఫిల్ము ప్రొడక్షన్ కంపెన్సు'అన్న సంస్థను స్థాపించాలని కూడా సూచన ప్రజాస్వామిక పద్ధతిలో, తమ వనరులన్నిటినీ ఒకచోట చేర్చి, ఒక సంస్థగా ఏర్పడాలి దీనిలో నిర్మాత తన /స్వతంత్రాన్నేమీ కోల్పోడు ఈ పద్ధతివలన పరిశ్రమ క్రమబద్ధంగా నడుస్తుంది అటువంటి సంస్థలు చాంబర్సు ఆధ్వర్యంక్రింద ఏర్పడితే బాగుంటుంది.

దేశీయ, విదేశీయ మార్కెట్టు సంపాదనకుగాను, వివిధ ఫిల్ము ఛాంబర్లు అంతర్జాతీయ ఫిల్ము ప్రదర్శనలను జరపాలి

ఫిలిం పొడవు మన ఫిల్ములపొడవు ఎక్కువగా తగ్గించవలసింది ఏఫిల్మూ 11 లేక 12 వేల అడుగులకన్నా పొడవుండరాదు

స్వయం నిబంధనల ప్రాముఖ్యతను గురించి ప్రతిసారి మాట్లాడుకోవటమే గాని, ఆచరణలో ఏమీ జరుగుటలేదు నిర్మాణమూ, డిస్ట్రిబ్యూషన్, ఫిల్ము ప్రదర్శన రంగాల్లో, స్వయంనిబంధన లవుసరం అటువంటి నిబంధన లమల్లో పెట్టేందుకు ఛాంబర్సు బలవత్తరం కావాలి

ఫిలిమ్ పరిశ్రమ చరిత్ర

(8 వ పేజీ తరువాయి)

రాజధానిలో స్టూడియో

ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరమైన హైద్రాబాద్‌లో శ్రీ వై రామకృష్ణ ప్రసాద్ సారథి స్టూడియోస్‌ను నిర్మించారు ఆంధ్రప్రదేశ్‌లో స్టూడియో నిర్మాణంవల్ల కలిగే ఉపయోగాలను గ్రహించి చొరవ తీసుకొన్నారు

1931 నుండి 1956కు 316 తెలుగు చిత్రాలు తయారయ్యాయి దేశంలో నాల్గవశ్రేణికి వచ్చింది

1953 లో 29
1954 లో 27
1955 లో 22
1956 లో 27
1957 లో 33
1958 లో 31
1959 లో 44 చిత్రాలు తయారయ్యాయి.

1948-49 మధ్య ఎక్కువ జానపద చిత్రాలు తీయబడ్డాయి ఇదేకాలంలో వచ్చిన ద్విభాషా చిత్రాలన్నీ తమిళ నిర్మాతలు నిర్మించినవే 1931 నుండి 1959 వరకు నిర్మించిన తెలుగుచిత్రాలే యే విభాగానికి చెందినవో గమనించవలసియుంది.

డిస్ట్రిబ్యూషన్

1953కు పూర్వం 58 డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ లుండేవి 1959లో 188కి పెరిగాయి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కలయికతో, డిస్ట్రిబ్యూషన్ వ్యాపార స్వభావమే మారింది పెట్టుబడి 2 కోట్లనుండి నాల్గుకోట్లకు పెరిగింది హైద్రాబాద్‌లోని డిస్ట్రిబ్యూటర్లు ఫిల్ములను కొనడంలో, అమ్మడంలో ఆసక్తి చూపుతున్నారు

భారతదేశంలో సినిమా ప్రదర్శన పెద్ద వ్యాపారాలలో ఒకటి తెలుగు సినిమా ప్రదర్శన వ్యాపారం సినిమా హాల్సు సంఖ్యనుబట్టి మూడవదిగా వస్తుంది

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం శాశ్వత సినిమాహాల్సు 375, టూరింగ్ 192 వున్నాయి. టూరింగ్ సినిమాలకన్న శాశ్వతహాల్సు నిర్మించాలనే ధోరణి పెరిగింది దేశంలో థియేటర్ల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ మూడవదిగా వస్తుంది తమిళనాడ్, బొంబాయిల తర్వాత మన థియేటర్ల సంఖ్యయే హెచ్చు.

వినోదపు పన్ను

1956 లో, మొత్తం 23 జిల్లాలలో 11 జిల్లాలలోనే 51 లక్షలకు పైగా వినోదపు పన్ను వసూలు చేయబడింది

ముడి ఫిలిమ్ కొరతవల్ల తాత్కాలికంగా తెలుగు చిత్రాల నిర్మాణం కొంత మందకొడిగా సాగి 1959 లో ఉచ్చస్థాయికి పోయింది. 44 చిత్రాలు నిర్మాణమయ్యాయి

డబ్బింగ్ చిత్రాలు

ఫిలిమ్ నిర్మాణంలో డబ్బింగ్ ఒక ముఖ్యస్థానం వహించింది 1959 లో విడుదలయిన చిత్రాలలో 100 కి 40 డబ్బింగ్ చిత్రాలే. 1948-49 లో ద్విభాషా చిత్రాలలాగానే, డబ్బింగ్ చిత్రాలు తక్కువ ఖర్చుతో నిర్మాణం కాసాగాయి. ప్రముఖ కవి శ్రీశ్రీని సైతం డబ్బింగ్ చిత్రాలు ఆకర్షించాయి. అనేక డబ్బింగ్ చిత్రాలకు ఆయన మాటలు పాటలూ వ్రాశారు.

ఇతర రాష్ట్రాలలో

తెలుగు చిత్రాలకు మైసూరు, ఒరిస్సా, బీహార్, బెంగాల్, బొంబాయిలలో మార్కెట్ వుంది. సుమారు 8 లక్షల రూపాయలు ఇతర రాష్ట్రాలనుండి వస్తున్నట్లు అంచనా

ఇతర దేశాలకు

ఇతరదేశాలకు తెలుగుచిత్రాలను పంపే ప్రయత్నాలుకూడా జరిగాయి వాహినీ వారి మల్లీశ్వరి ఇంగ్లీషు సైటిల్సుతో ఇంగ్లండులో విడుదల చేయడానికి సిద్ధంచేయబడింది సారథి ఫిల్ముసవారి రోజులు మారాయి ఇంగ్లీష్ సైటిల్స్‌తో మాస్కోలో జరిగిన ప్రపంచ యువజనోత్సవ సభలలో ప్రదర్శించబడింది

కాని విదేశీ మార్కెట్‌కు మన చిత్రాలు తగినన్ని వెళ్ళడంలేదు బర్మాకుకూడా తగినన్ని వెళ్లడంలేదు తెలుగు ప్రజలున్న విదేశాలకు 16 మిల్లీమీటర్లలో చిత్రాలు తీసి పంపితే, లాభముంటుంది విదేశీయులకు వారి వారి భాషల్లో సైటిల్స్‌వేసి, ప్రచారం చేసి విడుదల చేయవచ్చు జాతీయ పోటీలలో విరివిగా మన చిత్రాలు పాల్గొనాలి విదేశీ ఫిలిమ్ వర్తకంలోని గుత్తాధికారాన్ని అరికట్టాలి

హిందీ ఇంగ్లీషు చిత్రాలు

హైద్రాబాద్‌లో హిందీ చిత్రాలకు ఎక్కువ ఆదరణ వుంది ఆంధ్రప్రదేశ్‌లో హిందీ చిత్రాలు సుమారు 25 లక్షల రూపాయలు సాలీనా గడించుతున్నాయి. హైద్రాబాద్‌లో ఒక్కొక్కసారి తెలుగు చిత్రాలకు స్థానం లేకుండా పోతున్నది బొంబాయిలో ఇంగ్లీషు చిత్రాలు ప్రదర్శించే థియేటర్లు, మూడవవంతు కాలం మన దేశ చిత్రాలను ప్రదర్శించాలని ఒక నిబంధన వుంది. అలాంటిది ఇక్కడ కూడా అవసరం

పిల్లల చిత్రాలు

1954 నుండి విజయవాడలో పిల్లల చిత్రాలు ప్రదర్శింపబడుతున్నాయి సుమారు సంవత్సరానికి 25 చూపబడుతున్నాయి "జలదీప్" తెలుగులోకి ప్రభుత్వం డబ్ చేసింది

ప్రొడ్యూసర్లు, డైరక్టర్లు బహుమతులు పొందడంద్వారా తెలుగు చిత్ర పరిశ్రమను ఉన్నత స్థానానికి కొనిపోతున్నారు

హృదయ పూర్వక శుభాకాంక్షలు
ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సు
తమ నూతన భవన ప్రారంభోత్సవ
శుభ సమయమున మా హృదయపూర్వక
శుభాకాంక్షల నందించుచున్నాము.
నవశక్తి ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్
88 త్యాగరాయ రోడ్, మద్రాసు -17
PRASADS



ఆనందరూప।మమృతం।యద్విభాతి
వినోదానికీ విజ్ఞానానికీ
తెలుగుజాతి సర్వతోముఖ వికాసానికీ....
అనుపమ ఫిలిమ్సు
అనుపమ కృషి
*ముద్దుబిడ్డ *ఎం. ఎల్. ఏ
*అత్తా ఒకింటి కోడలే! *?
Bapu
PRASADS



2 Trusted Names in the Movie Distribution Industry!
ఎక్కడైతే చమ్రియాటాకీ డిస్ట్రిబ్యూటర్స్
మరియు ఈస్టిండియా ఫిలింకంపెనీ
డిస్ట్రిబ్యూటర్స్ కన్పడునో ప్రేక్షకులు
తమకు అత్యుత్తమ వినోదములిచ్చు చిత్రము
లందిచ్చువారిగా నమ్ముదురు
ఈస్టిండియా ఫిలింకంపెనీ— చమ్రియాటాకీ డిస్ట్రిబ్యూటర్సు

తెలుగు చిత్రాలు
వరలక్ష్మి పిక్చర్సువారి
ప్రొడక్షన్ నెం 4
తల్లి - కొడుకు
కొత్తదారి
శ్రీవెంకటేశ్వరమహాత్మ్యం
(నైజాంకు)
రేణుకా దేవి మహాత్మ్యం
(నైజాం, రాయలసీమ)
భక్తఅంబరీష్ (రాయలసీమ
సీతారామకళ్యాణం(నైజాం,
రాయలసీమ మైసూరు)
సత్యం శివం సుందరం
శ్రీ రాజరాజేశ్వరివారి,
అంజలి పిక్చర్స్‌వారి
తదుపరి చిత్రాలు

తెలుగు చిత్రాలు
జెమినీవారి తదుపరి చిత్రం
పక్షీరాజావారి మరతకం
భక్త రామదాసు
లవకుశ(పూర్తి గేవాకలర్)
సమాజం
హిందీ చిత్రాలు
కోహినూరు (ఆంధ్ర
రాయలసీమ)
అప్నాహాత్ ,,
జగన్నాథ్ ,,
గరల్‌ఫ్రెండ్ ,,
షర్ షర్ కి బాత్ .
జాస్యూస్ దాది ,,
కాబేజిగరల్ (నైజాం)

డాక్టరు డిగ్రీ పొందండి!

ఇంటివద్దనున్నవ్వుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వరిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి

Indian Homeopathic College
(VAV) JULLUNDUR CITY

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్ల వద్ద నుండియు, మరియు, ప్రసిద్ధులయిన ఫరమ్‌లనుంచి ఈ క్రింద పేర్కొన్న పనికి సీలువేసిన టెండర్లు తీసుకొనబడును

పనిపేరు హైదరాబాదు యర్రగడ్డలో మెంటల్ ఆసుపత్రిలో 150 మందములకు సరిపోను ఒక వార్డు కట్టుటకు (బేస్‌మెంట్ పైన), కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు రు. 8,60,000/-, కంట్రాక్టువిధము కె 2, టెండరు ఫారం ఖరీదు రు 16-82 న పై, బయానాసొమ్ము (చలాను రూపములో) రు 9000/-

1 ది 15-2-1960 సా॥ 3-30 వరకు టెండర్లు తీసుకొనబడును

2 ది 15-2-1960 సా॥ 4 గం॥లకు ఈ దిగువ సంతకంచేసిన అధికారిచే టెండర్లు విప్పబడును

3 టెండరుఫారములు, షెడ్యూలు శేట్లు స్పెసిఫికేషన్సుతో సహా ఆఫీసు పనిదేవసములయందు 24-2-1960 నంచి 11-2-1960 వరకు అమ్మబడును

4 అగ్రిమెంటు బాండుపై సంతకం చేసిన తేదీనుండి పై పనిని 12 నెలలలోగా పూర్తిచేయవలయును

5 ఆదాయపు పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంపవల్సెను

6 పై పని యం డి యస్ యస్ పద్ధతిని అనుసరించి జరుగవలెను

T వీర్రాఘవరాయి,
సూపరింటెండింగు యింజనీరు,
పి.డబ్ల్యు డి హెడ్ క్వార్టర్సు సర్కిల్,
హైదరాబాద్



- మిక్కిలి దృఢమైన ఫ్రేము
- పైన వంగిన ఫోర్కులు
- సక్రమమైన చెయిన్ వీల్
- నిగనిగలాడే రిమ్ములు

తయారు చేయువారు
హింద్ సైకిల్స్ లిమిటెడ్
250 వర్లి బొంబాయి 18

ఆంధ్రప్రదేశ్, మైసూరు స్టేటులకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లు
హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్,
గాంధీనగర్ రోడ్, బెంగుళూరు


మీకు కావాలన్నచోట వెలుతురు, మీకు కావాలన్నచోట వంట సదుపాయము...
ప్రభాత్
ల్యాంపులు మరియు స్టవ్‌లు
భారతదేశపు మొట్టమొదటివి అప్పటికీ శ్రేష్ఠమైనవి"

ప్రభాత్ కంపెనీ ల్యాంపులు మరియు స్టవ్‌లు నమ్మకముగా పనిచేయడమే కాకుండా, తేలికగా అమరికగా మరియు దిట్టముగాకూడ వుంటాయి అందువలన వెలుతురు వంట సదుపాయములు ఎక్కడ కావాలంటే అక్కడకు వాటిని మీరు సులభముగా తీసుకుపోవచ్చును ప్రయాణములకు పిక్నిక్‌లకు క్యాంపులకు అవి ఎంతో వీలుగా వుంటాయి

ప్రభాత్ (స్టవ్ & ల్యాంప్) ప్రొడక్ట్స్ కో ప్రైవేట్ లిమిటెడ్
వోబర్ చేంబర్స్ పార్సి బజార్ స్ట్రీట్, ఫోర్ట్ బొంబాయి 1

ఆంధ్రప్రదేశ్ హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

27-1-60 తేదీ బుధవారం సాయంకాలము 3-30 గంటలవరకు సూపరింటెండింగ్ యింజనీరు (హైవేసు) కాకినాడవారి ఆఫీసులో ఈ దిగువ వ్రాయబడిన పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును ఆరోజు సాయంకాలమునకే 3-45 గంటలకు టెండర్లు తెరువబడును

టెండరు షెడ్యూల్సు 28-12-59 నుండి 25-1-60 వరకు ఈ క్రింద ఉదహరింపబడిన టెండరు ఖరీదులు ఈ దిగువ వ్రాయబడిన డివిజనల్ యింజనీరువారు పేరున III Other remittances కు ట్రెజరీలో చలానా కట్టి ధరఖాస్తు పెట్టినవారలకు యివ్వబడును

ఈ సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు లమ్‌సమ్ పద్ధతిమీద కాంట్రాక్టు నిర్ణయించబడును

పని పేరు	ప్రత్యేకించిన మొత్తం రూ॥	డివిజనల్ ఇంజనీరు	టెండరు ఫారం ఖరీదు	పూర్తిచేయుటకు గడువు
1 మైలు 5/0 నుండి 7/6 వరకు భీమవరం అత్తిలిరోడ్డు మెటలువేయుని భాగములకు మెటలువేయుటకు	2780	ఏలూరు	15-30	1 సంవత్సరము
2 మైలు 0/0 నుండి 4/0 వరకు పగల పూడి, వెల్లూరురోడ్డు బ్లాక్‌టాపు చేయుటకు	2500	కాకినాడ	15-30	1 సం॥రం
3 మైలు 0/0 నుండి 16/4 వరకు రాజమండ్రి, అంకంపాలెం పొడగట్లపల్లి, గంటి, గన్నవరం, పొదలాడ రోడ్లు మెటలు వేయని భాగములు మెటలు వేసి రోడ్డు యింప్రూవు చేయుటకు	6110	రాజమండ్రి	15-30	1 సం॥రం
4 మైలు 0/0 నుండి 2/0 వరకు వల్లూరునుండి అచ్యుతాపురము మీదగా కోరంగి రోడ్డు బ్లాకుటాపుచేయుటకు	1600	కాకినాడ	15-30	1సం॥ రం

(సం) హెచ్ ఆర్ కామేశ్వరరావు,
సూపరింటెండింగు యింజనీరు హైవేసు, ప్రథమసర్కిల్, కాకినాడ

ఆంధ్రప్రదేశ్ హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

సీలు వేసిన లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతి టెండర్లు యీ దిగువ నుదహరించిన పనులకుగాను కడప హైవేసు సూపరింటెండింగు యింజనీరుగారిచే 29-1-60 తేది సాయంత్రం గం॥ 4-0 వరకు తీసుకొనబడును టెండర్లు అదేరోజున సాయంత్రం గం॥ 4-30 లకు తెరువబడును

(2) టెండరు ఫారములు వర్కింగ్ ఆఫీసు పనిచేయు కాలములో 18-1-1960 తేదీనుండి 28-1-60 తేదీ వరకు అసలైనపు పన్నుతో సహా టెండరు ఫారము యొక్క దిగువ నుదహరించిన ఖరీదు మొత్తమును ఆయా డివిజనలు యింజనీరుగార్ల వద్దు 'III Other Remittences'' క్రింద చలానకట్టి, సదరు చలాను పంపినచో శ్రీ కడప సూపరింటెండింగు యింజనీరుగారి వద్దనుండి పొందవచ్చును ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు

(3) ధరావతు సొమ్ము ఆయా డివిజనల్ యింజనీరువారి వద్దు ''Revenue Deposits' క్రింద చలాను కట్టి టెండరు ఫారము కు జతపర్చి పంపవలెను

పని వివరము	టెండరు ఫారం ఖరీదు	ప్రథమ ధరావతు సొమ్ము	కాంట్రాక్టు కాల పరిమితి	డివిజన్ ఇంజనీర్ వివరము
1 రాపూరు చిటివేల్ రోడ్డు 5 వ మైలు నుండి 9/1 వ మైలు వరకూ పూర్తిగా రోడ్డు వేసి కంకరపని పూర్తిచేయుటకు	40-30	12,250	24 నెలలు	నెల్లూరు
2 కర్నూలు గుంటూరు రోడ్డు 91/3 మైలునుండి 96/0 మైలు వరకూ మారుమార్గము నిర్మించి, బ్రిడ్జిలు, కల్వర్టులు కట్టుట	25-50	8,750	18 నెలలు	నంద్యాల
3 కంభం మార్కాపురం పొదిలి రోడ్డుమీదతారురోడ్డు వేయుట	15 30	8,925	12 నెలలు	నంద్యాల
4 కర్నూలు గుంటూరు రోడ్డులో 12/0 నుండి 52/0, మరియు 92/0 నుండి 117/1 వరకు తారురోడ్డు వేయుట	15-30	5,950	12 నెలలు	నంద్యాల
5. గుంటూరు గురజాల మాచర్ల రోడ్డులో 54/2 మైలు నుండి 77/1 మైలువరకూ తారురోడ్డు వేయుట	25-50	8,700	12 నెలలు	ఒంగోలు
6 ఫీలేరు భాక్రాపేట రోడ్డు ఘాట్‌పోర్షనుకు అభివృద్ధిపనులు	20-40	8 150	12 నెలలు	చిత్తూరు

ఆర్ రామమోహనరావు,
సూపరింటెండింగు యింజనీరు హైవేస్, రెండవ సర్కిలు కడప

కమలాపురం తాలూకాలో రెండకాల పంటకూడా లేదు

కమలాపురం, జనవరి 6

"కడప జిల్లా కమలాపురం తాలూకాలో విస్తృతంగా సమయంలో వర్షం పడినందున రైతులు ఉత్సాహంగానే విత్తారనీ, కానీ ఆతరువాత వర్షం పడనందున చేతికందిన పైరన్నీ పాడయిపోయాయనీ, మెట్ట భూములలో ముఖ్యమైన పంటలు వేరుశనగ, జొన్న, పత్తి పైర్లు అన్నీ-కమలాపురం ఫిర్కాలో కొన్ని గ్రామాలు, యర్రగుంట్ల ఫిర్కాలో కొన్ని గ్రామాలు మినహా-మొత్తం తాలూకాలో అన్ని గ్రామాలలో 0-2-0 పంటకంటె ఎక్కువ పండలేదనీ, వేరుశనగ కొన్నిచోట్ల విత్తనంకూడా తిరగలే"దనీ తాలూకా రైతు సంఘంవారు తహశీలుదారుకు మెమోరాండం యిచ్చారు.

రైతుసంఘం అధ్యక్షులు శ్రీ పాలెం చెన్నారెడ్డి నాయకత్వాన రైతుసంఘ ముఖ్యులు తహశీల్దారుకు ఈ మెమోరాండము అందజేశారు

అందుచేత కరణాల లెక్కలపైనే ఆధారపడకుండా స్వయంగాగానీ, ప్రజాప్రతినిధుల తదితర ముఖ్యులచేగాని విచారించి, రైతులకు న్యాయం కలుగ చేయాలని వారు కోరారు

ఈ క్రింది చర్యలను గైకొనవలసినదిగా పై అధికార్లకు తెలిపి రైతులకు సహాయం చేయాలని అర్థించారు

1 పైర్లు బొందుపోయిన గ్రామాలలో శిస్తు రెమిషన్ యివ్వాలి

2 ఈ కష్టకాలంలో రైతులను బాధించకుండా అన్ని రకాల ప్రభుత్వ రుణాలను వాయిదా వెయ్యాలి.

3 వాణిజ్య పంటలపై పన్నులను వాయిదా వెయ్యాలి

4 రైతులకు అప్పులు యిచ్చేటట్టు చూడాలి

5 కరువు పనులు ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలి

పై విషయాలను తహశిల్దారుగారు సానుభూతితో విని వెంటనే పై అధికార్లకు తెలుపుతానని సమాధానమిచ్చారు

రేడియో

మంగళవారం, జనవరి 12

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు; 6-35 వాద్య సంగీతం, 6-40 తరంగాలు, 7-0 తె వా, 7-15 వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, మధ్యాహ్నం 12-30 కార్మికులకు (హై 8), 1-0 పేరంటము [స్త్రీలకు], 1-30 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 1-50 తె వా, 3-30 వేణువు, 3-45 ఉ పా విద్యార్థులకు (హై 8), సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్య నందిని (హై 8), 7-45 పిల్లలపాటలు; 8-0 అల్లు సత్యవతి, 8-30 శ్రోతలు కోరిన పాటలు, 9-0 ఆం వా, 9-15 రామస్వామి దీక్షితర్ రాగతాళమాలిక, 9-30 ఆకాశవాణి రికార్డులు, 10-0 మంచిరాజు సత్యనారాయణమూర్తి, 10-30 సమాప్తి

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె వా, 7-15 అల్లు సత్యవతి (వి ర), 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 హిందూస్తానీ సంగీతపాఠం, మధ్యాహ్నము 12-30 తెల్లవారింది [రూపకము] రచన ఆర్ భరద్వాజ, 1-0 కమలాబాయి పోఫ్‌దార్, 1-30 వాద్యగోష్ఠి, 1-50 తె వా, 2-0 వయొలిన్, 2-10 ఉ వా, 2-20 పాఠశాలలకు [ఉర్దూ] 3-45 ఉన్నత పాఠశాలలకు, సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాం వా, 6-15 కన్నడ శ్రోతలకు, 7-0 తె వా, 7-15 మరాఠి శ్రోతలకు, 7-30 సాహిత్యనందిని, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ] 7 50 ఉర్దూ ప్రసంగం, 8-0 శ్రోతలు కోరిన పాటలు, 8-30 వీణ, 9-0 ఆం వా, 9-15 ఉ వా, 9-30 సి వి కిట్టప్ప, 10-0 హిందూస్థానీ శాస్త్ర సంగీతం, 10-30 సమాప్తి

హైదరాబాద్ - బి

42 02 మీ (7140 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాత్

30 86 మీ (9720 కిలోసై)

మధ్యాహ్నం 12-30 కార్మికులకు, 2-10 వయొలిన్, 2-20 ఎ మృణాళిని, 3-45 ఉన్నత పాఠశాలలకు

60 14 మీ (4988 కిలోసై)

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా, 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యనందిని, 7-45 ఎ మృణాళిని, 8-0 హైదరాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయసంగీతం, 9-30 కమలాబాయి పోఫ్‌దార్, 10-30 సమాప్తి

సంక్షిప్తవార్తలు

కొండకోడెం

మధిర తాలూకా కొండకోడెం గ్రామంలో డిసెంబరు 25న వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యాన క్రిస్మస్ పండుగ సందర్భమున బహిరంగ సభ జరిగింది శ్రీ ఎనిగళ్ళ వెంకటేశ్వరరావు గారు సభకు అధ్యక్షత వహించారు సభకు సుమారు మూడువందల మంది వచ్చారు శ్రీ కె నరసరాజు (వైరా ప్రాంతీయ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి) శ్రీ మొగల్ బాబుగార్లు మాట్లాడారు

హిందూపురం

అనంతపురంజిల్లా హిందూపురం తాలూకా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి నూతనముగా ఎన్నికైన డైరెక్టర్ల సమావేశము శ్రీ చల.తిరావుగారి అధ్యక్షతను జరిగింది శ్రీ డి ఎన్ ఉగ్రారెడ్డి (తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు) గారిని అధ్యక్షులుగాను, శ్రీ కె అంజనరెడ్డి (తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు) గారిని ఉపాధ్యక్షులుగాను, శ్రీ వెంకటగిరియప్పగారిని కోశాధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు

బ్రాహ్మణకోడూరు

గుంటూరుజిల్లా బ్రాహ్మణకోడూరు హిందీ ప్రేమీ మండలి సమావేశం శ్రీ గోవిందు దేవయ్య అధ్యక్షతను జరిగింది నూతన సంవత్సరానికి యీ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు శ్రీ గోవిందు దేవయ్య అధ్యక్షులు, శ్రీ బండి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు, శ్రీ డా॥ దండాసుబ్బారెడ్డి కోశాధ్యక్షులు, శ్రీ మక్కపాటి వెంకటరత్నం కార్యదర్శి

భీమవరంలో పుట్‌బాల్ టోర్నమెంటు పోటీలు

భీమవరం, జనవరి 10

పుట్‌బాల్ టోర్నమెంటు పోటీలు భీమవరం యం ఎల్ సి ఎం హైస్కూలు గ్రౌండ్సులో ఈ వేళ ప్రారంభమయ్యాయి. యివి 18 తారీకువరకూ జరుగుతాయి.



ఆంధ్ర ఫిలించాంబర్ భవన ప్రారంభోత్సవ సమయమున శుభాకాంక్షలు

నేడే చూచి
ఆనందించి
తరించండి
పద్మశ్రీ పిక్చర్సు వారి
శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం
దర్శకత్వం పి. పుల్లయ్య బి.ఎ. (బాలాజీ)
రచన ఆచార్య ఆత్రేయ
సంగీతం పెండ్యాల
కళ యస్ వి యస్
ఫొటోగ్రఫీ పి యల్ రాయ్
స్టూడియో విజయ - వాహిని
డిస్ట్రిబ్యూటర్లు ఆంధ్ర సీడెడ్ విజయపిక్చర్స్ నైజాం ఈస్టిండియాఫిలింకంపెని మైసూరు శారదామూవీస్
నిర్మాత: వి. వెంకటేశ్వర్లు బి.ఎ.

కె. పి. యస్. మీనన్

న్యూఢిల్లీ, జనవరి 9

సోవియట్ యూనియన్‌లోని భారత రాయబారి శ్రీ కె పి యస్ మీనన్ నేడిక్కడికి మాస్కోనుండి వచ్చారు భారతదేశంలో సోవియట్ అధ్యక్షుడు శ్రీ వొరొషిలోవ్ పర్యటన కార్యక్రమాన్ని తయారు చేయడంలో ఆయన ప్రభుత్వాధికారులకు సహాయపడతారు

ఆంధ్రా ఫిలిం ఛాంబర్
ఆఫ్ కామర్స్
నూతన భవన ప్రారంభోత్సవ
శుభ సమయంలో మా
హృదయపూర్వక
శుభాకాంక్షలు
నేషనల్ లిథో ప్రింటర్స్
గాంధినగరం, విజయవాడ - 2



మీకు చవులూరించేవి!



సాతె బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి, పూనా-2
Heros' 109 TEL

కొత్త శాసనసభ ఏర్పడేవరకు కేరళ బిల్లు పైనిర్ణయం వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 8

కేరళ భూసంస్కరణల బిల్లుపైన, తదితర బిల్లులపైన రాష్ట్రపతి తీసుకోవలసిన చర్యలను, కేరళలో కొత్త శాసనసభ ఏర్పడేవరకు వాయిదా వేశారు

కేరళ వ్యవహారాలపై పార్లమెంటు నియమించిన సలహాసంఘంలో కమ్యూనిస్టు సభ్యులకు, ఇతరులకు మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నందువల్ల ఇలా వాయిదా వేశారు

కమ్యూనిస్టులు, కేరళకు చెందిన కొంతమంది కాంగ్రెసువారు, ఈ శాసనాలు తక్షణమే అమలు జరుపవలసినవని అంగీకరించినప్పటికి, వాటిని అమలు జరిపే పద్ధతిపై ఏకాభిప్రాయానికి రాలేకపోయారని తెలుస్తున్నది కేరళకు చెందిన మరికొందరు కాంగ్రెసువాదులు మాత్రం ఈ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదించేముందు వాటిలో కొన్ని మార్పులు చేయవలసి వుంటుందని సూచించారు

కాని ఇలాంటి మార్పు చేసే అధికారం రాజ్యాంగరీత్యా రాష్ట్రపతికి లేదనీ, అందువల్ల వీటిని ఇప్పుడున్న రూపంలోనే ఆయన ఆమోదించాలనీ కమ్యూనిస్టులు వాదించారు

ఎన్నికలు జరిపి కొత్త శాసనసభ ఏర్పడేవరకు వీటివిషయం తుదినిర్ణయం చేయకుండా వాయిదా వేయవచ్చుగదా అని ఒరిస్సాకు చెందిన ఒక శాసనసభ్యుడు సూచించారు

రాష్ట్రపతి ఆమోదముద్రకై పంపబడిన బిల్లులివి

కేరళ భూసంస్కరణల బిల్లు, వ్యవసాయదారుల రుణవిమోచన బిల్లు, జన్మికరం రద్దు బిల్లు, కోర్టు ఫీజ్-దావాల వాల్యుయేషన్ బిల్లు

శ్రీ గోపాలన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 8

"కేరళ శాసనసభ ఆమోదించిన భూసంస్కరణల బిల్లును, తదితర బిల్లులను మార్చడానికి ప్రయత్నించడం రాష్ట్ర స్వయంపరిపాలక హక్కులనూ, ప్రజాభిప్రాయాన్నీ కాలరాయడం తప్ప వేరుకాదు" అని లోక్‌సభలో కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ ఎ కె గోపాలన్ నేడొక ప్రకటన చేశారు

కేరళపై పార్లమెంటు నియమించిన సలహా సంఘంలోని కమ్యూనిస్టు సభ్యుల తరఫున ఆయన నేడు పత్రికా గోష్ఠిలో చేసిన ప్రకటనలో ఇంకా యిలా వివరించారు

"ఫిబ్రవరి 1న ఎన్నికలు జరుగనున్నవి కేరళలో రాష్ట్రపతి పరిపాలన ప్రారంభమై ఆరు నెలలయింది ఇప్పుడు హడావుడిగా కేరళ బిల్లులను మార్పించడానికి కేంద్రప్రభుత్వం పూనుకోవడం విచిత్రంగా వుంది

"సలహా సంఘంలో కాంగ్రెసు సభ్యులు, ముఖ్యంగా కేరళకుచెందిన కాంగ్రెసువారు, ఈ బిల్లులను వ్యతిరేకించడంవల్లనే సలహా సంఘం ఈ బిల్లులపై ఏకాభిప్రాయానికి రాలేకపోయింది కాంగ్రెసువారి వైఖరిని సాకుగా తీసుకొని హోంమంత్రి కిమ్మనకుండా కూర్చున్నారు కాంగ్రెసువారు అడ్డుపడినందువల్లనే ఈ బిల్లులు శాసనరూపం ధరించలేకపోయాయని నేను స్పష్టం చేయదలచుకొన్నాను

"ఇక ఈ బిల్లులు రాష్ట్రపతి ఆమోదం పొందకుండా ఆయన వద్దే పడివుంటాయి కాబట్టి, కాంగ్రెసువారు యీ బిల్లులను భూస్వాములకు, బ్యాంకర్లకు అనుకూలంగా మార్పించడానికి మున్ముందు ప్రయత్నాలు చేస్తారు

"కాని, వచ్చేఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీ ఇంకా ఎక్కువ మెజారిటీతో గెల్చి, వీరి ప్రయత్నాలు భగ్నం చేయకలదని నా దృఢ విశ్వాసం"

అంగారక గ్రహానికి సోవియట్ రాకెట్?

లండన్, జనవరి 9

సోవియట్ శాస్త్రజ్ఞులు అంగారక గ్రహానికి రాకెట్ పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నారని మాస్కో ఖగోళసంస్థ డైరెక్టరు ప్రొఫెసర్ డెమిట్ మార్టినోవ్ నేడు ప్రకటించారు

అంతరిక్ష ప్రయాణీకుడు ఎదుర్కోవలసిన సమస్యలను గూర్చిగూడా తాము పరిశీలిస్తున్నామనీ, అంగారక గ్రహంలో ప్రాణికోటి వుండవచ్చుననీ, భూమి వినా, బహుశా సౌరగ్రహకుటుంబంలో మానవుడు జీవించగల స్థలం, అంగారక గ్రహమేననీ అన్నారు

అంగారక గ్రహానికి వెళ్ళడానికి 275 రోజులు పడుతుంది అక్కడ నుండి తిరిగి భూమికి ప్రయాణం చేయడానికి అనుకూలమయిన సమయం కోసమై మరో సంవత్సరం అక్కడనే కాచుకొని వుండవలసి వుంటుందని ఆయన అన్నారు

మనయార్ నదిపై వంతెన

హైదరాబాద్, జనవరి 9

కరీంనగర్ జిల్లాలోని వెంకటాపూర్ మహదేవపూర్ రోడ్డుపైనున్న మనయార్ దిమీద హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించేందుకుగాను రాష్ట్రప్రభుత్వం రు 19 లక్షల 30 వేలు కేటాయించింది

ఇంతకుమించి జరిగే అదనపుఖర్చును ప్రభుత్వం తృతీయ ప్రణాళికలో జమకడుతుంది (వి వి)

ఉస్మానియా యూనివర్శిటీ ఆస్తి

హైదరాబాద్, జనవరి 8

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఆస్తిని, యితర భవనాలను అన్నింటినీ యూనివర్శిటీకి దఖలు పర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

ఈ నిర్ణయం నిన్న తీసుకోబడింది ఈ విషయాన్ని ముఖ్యమంత్రి పదవి నుండి విరమించుకున్న శ్రీ సంజీవరెడ్డి తెలియపరిచారు

శ్రీ సంజీవరెడ్డి తన మంత్రివర్గంతో సమావేశమవడం యిదే తుదిసారి అందుచేత ఈ నిర్ణయం కూడా తన మంత్రివర్గం చేసిన తుది నిర్ణయమని ఆయన తెలిపారు

కేరళ ఎన్నికల్లో పోటీల తుదిరూపం

తిరువనంతపురం, జనవరి 9

కేరళ ఎన్నికల్లో నిశ్చయంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా యిప్పుడు ప్రకటించబడింది ఈ ప్రకటనను బట్టి 63 ఏకసభ్య నియోజక వర్గాలలో సరాసరి పోటీ వుంటుంది.

మరొక ఏడు ద్విసభ్య నియోజకవర్గాల్లో ఒక్కొక్క దానిలో నలుగురేసి అభ్యర్థులు పోటీచేస్తున్నారు

ఈ 63 సరాసరి పోటీల్లో ఒక దానిలో తప్ప తక్కిన్ని నియోజకవర్గాలన్నింటిలోనూ కాంగ్రెసు, పి యస్ పి, ముస్లింలీగు కూటమి అభ్యర్థులకూ కమ్యూనిస్టుపక్ష అభ్యర్థులకూ (కమ్యూనిస్టుపార్టీతోపాటు పోటీచేస్తున్న స్వతంత్రులతో సహా) సరాసరి పోటీ వుంటుంది కుటుపరాంబ నియోజకవర్గంలో మాత్రం పి యస్ పి అభ్యర్థికి లోహియా సోషలిస్టుకూ పోటీ జరుగుతుంది ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి లోహియా అభ్యర్థికి అనుకూలంగా ఉపసంహరించుకొన్నాడు

87 ఇతర నియోజకవర్గాల్లో ముక్కోణపు పోటీలు వుంటాయి ఈ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కూటమికి కమ్యూనిస్టు పక్షానికి సంబంధించిన అభ్యర్థులేగాక జనసంఘం, ఆర్ ఎస్ పి, కె ఎస్ పి, లోహియాసోషలిస్టు పార్టీల పోటీకూడ వుంటుంది

ఇప్పుడు కేరళలో జరుగుతున్న ఎన్నికల్లో అయిదు పార్టీలనుమాత్రమే ఎన్నికల కమిషన్ గుర్తించింది ఆర్ యస్ పి, కె యస్ పి, లోహియా సోషలిస్టుపార్టీల అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీ చేయవలసివచ్చింది

1957 ఎన్నికల్లో మొత్తం మీద 380 మంది అభ్యర్థులు పోటీ చేయగా ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో 312 మంది అభ్యర్థులు మాత్రమే పోటీచేస్తున్నారు

ప్రధాన పార్టీల నాయకులైన శ్రీ నంబూద్రిపాద్ (కమ్యూ), శ్రీ శంకర్ (కాంగ్రెసు), తానుపిళ్ళై (పి యస్ పి), కె యమ్ సీతిసాహెబ్ (ముస్లింలీగు) గార్లకు సరాసరి పోటీలున్నాయి

• ఇప్పుడు పోటీచేస్తున్న అభ్యర్థులలో 14 మంది స్త్రీలున్నారు వీరిలో ఏడుగురు కాంగ్రెసు, అయిదుగురు కమ్యూనిస్టు పక్షం, ఇద్దరు స్వతంత్రులూ వున్నారు

రద్దు కాబడిన శాసనసభలో ఆరుగురు స్త్రీలున్నారు వారిలో ముగ్గురు కాంగ్రెసువారూ, ముగ్గురు కమ్యూనిస్టులూ

రద్దు కాబడిన శాసన సభలో సభ్యులుగా వున్నవారిలో 109 మంది యీఎన్నికల్లో పోటీ చేస్తున్నారు పార్టీల వారీగా చూస్తే వారు ఇలా వున్నారు కాంగ్రెసు 40, కమ్యూనిస్టులు 49 కమ్యూనిస్టు స్వతంత్రులు 2, పి యస్ పి 9, ముస్లింలీగ్ 9 పోటీ చేస్తున్న 40 మంది మాజీ కాంగ్రెస్ శాసనసభ్యులలో యిద్దరిప్పుడు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు

రద్దు కాబడిన శాసనసభలో వివిధ పార్టీల బలాబలాలు ఈ క్రిందివిధంగా వున్నాయి

కమ్యూనిస్టులు 60, కాంగ్రెస్ 43, పి యస్ పి 9, ముస్లింలీగు 8, స్వతంత్రులు 6.

కేరళ ఎన్నికల వార్తల ప్రసారం

ఆలిండియా రేడియో ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జనవరి 8

కేరళ ఎన్నికల వార్తలను సత్వరంగా ప్రసారం చేయడానికై ఆలిండియా రేడియోవారు ప్రత్యేకమయిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారరీత్యా ప్రకటించారు

పోలింగు ఫిబ్రవరి 1న ప్రారంభమై ఆదేరోజు పూర్తవుతుంది

ఎన్నికల్లో పోటీచేస్తున్న పార్టీల ఎన్నికల ప్రణాళికలను, ఎన్నికల కార్యక్రమాన్ని, పోటీచేస్తున్న అభ్యర్థుల వివరాలు, న్యూఢిల్లీ, తిరువనంతపురం రేడియో కేంద్రాలనుండి ప్రసారం చేస్తారు

పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా సిద్ధమవుతూనే తిరువనంతపురంనుండి అభ్యర్థుల వివరాలు ప్రసారమవుతాయి ఆయా నియోజకవర్గాలనుండి పోటీచేస్తున్న అభ్యర్థుల పేర్లు, వారు ఏ పార్టీకి చెందినదీ మొదలగు వివరాలు శ్రోతలకు వినిపిస్తారు

పోలింగురోజు తాజా పరిణామాలను గురించి ప్రత్యేక బులెటిన్‌లో ప్రసారం చేస్తారు తరువాత రెండు రోజులూ సాయంత్రం, రాత్రి ఎన్నిక ఫలితాలను ప్రసరిస్తారు

రామనాయపాలెం గ్రామాలకు పంపుసెట్టు

హైదరాబాద్, జనవరి 8

రామనాయపాలెం మొదలైన గ్రామాలలోని 2,731 ఎకరాల మెట్ట భూములను పది సంవత్సరాల పాటు సాగుచేసుకునేందుకై కొమ్మమూరు కెనాల్ వద్ద పంపుసెట్టు నెలకొల్పుకోవడానికి ఆంధ్రప్రభుత్వం గుంటూరుజిల్లాలోని రామనాయపాలెం లిఫ్ట్‌ఇరిగేషన్ సొసైటీకి అనుమతి నిచ్చింది

శ్రీ దామోదరరెడ్డి

హైదరాబాద్, జనవరి 8

ఆంధ్రప్రభుత్వ ఆర్థిక శాఖ ఉపకార్యదర్శిగా వున్న శ్రీ ఎమ్ ఎ అబ్బాస్ ఇకనుండి ఆ శాఖ కార్యదర్శిగా పనిచేస్తారు ఇంతవరకూ ఆర్థికశాఖ కార్యదర్శిగావున్న శ్రీ దామోదర్ రెడ్డి సింగరేణి బొగ్గు గనుల కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమించబడ్డారు (వి వి)

మలయాలోని వివిధసంస్థలు దక్షిణాఫ్రికా సరకులను బహిష్కరించదలచుకుంటే, తన అభ్యంతరం లేదని మలయా ప్రభుత్వం అన్నది

బ్యాంకుప్రభువులపలుకుబడికి కార్మిక శాఖ లొంగుబాటు

వరంగల్‌లో డా॥ రాజబహదూర్ గౌడ్ విమర్శ

వరంగల్, జనవరి 6

"రెండవ పేకమిషన్ సిఫార్సులను త్రిప్పికొట్టాలి 16వ భారత కార్మిక మహాసభ ద్వారా దేశంలోని కార్మికులు, ఉద్యోగులు సాధించుకున్న విజయాలను కాపాడుకోవాలి" అని స్థానిక బ్యాంక్ ఉద్యోగుల సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ (ఎం. పి) చెప్పారు

వచ్చేమాసం హైదరాబాద్‌లో జరుగనున్న అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘ మహాసభ సన్నాహాల సందర్భంలో డాక్టర్ గౌడ్ యిక్కడకు వచ్చారు వరంగల్‌లోని వివిధ బ్యాంకుల్లోని అన్ని తరగతుల ఉద్యోగులు సుమారు రెండువందల మంది రైల్వే స్టేషన్‌లో వారికి స్వాగతమిచ్చి ఊరేగించారు

రాత్రి స్టేట్ బ్యాంక్ ఆవరణలో ఉద్యోగులసభ జరిపారు శ్రీ బి హెచ్ కృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగులసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పాటర్సన్, డాక్టరు గౌడ్‌కు స్వాగతం చెప్పారు.

ఈనాడు బ్యాంకు ఉద్యోగులు తమ న్యాయమైన హక్కులకోసం, కమిషన్ యేర్పాటుకోసం, జరుపుతున్న పోరాటం దేశం నలుమూలలా శ్రామికవర్గం జీతాల పెంపుదలకోసం, జీవనస్థాయి అభివృద్ధి సాధించుటకోసం జరుపుతున్న పోరాటంలో ఒక భాగమని శ్రీ గౌడ్ వివరించారు

స్వాతంత్ర్యం రాకపూర్వం డాక్టర్ అయిక్రాయిడ్ సూచనమేరకు తలఒకటికి 2,700 కాలరీల ఆహారం కావాలని నిర్ణయించగా, 13 సంవత్సరాల స్వతంత్రం అనంతరం రెండు పంచవర్ష ప్రణాళికలు అయిపోవస్తుండగా యీ కమిషన్ మనిషికి 2,200 కాలరీల ఆహారం సరిపోతుందని చెప్పడం ఆశ్చర్యకరమన్నారు

మన దేశంలోని బ్యాంకింగ్ పరిశ్రమలోన, అందులోనూ ప్రభుత్వరంగంలో వున్న వివిధ తరగతుల బ్యాంకుల్లోనూ ఉద్యోగ పరిస్థితుల్లో వున్న తారతమ్యాలు దారుణంగా వున్నవని చెప్పారు ఈ పరిస్థితి మారాలన్నారు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ బి హెచ్ కృష్ణమూర్తిగారు స్థానిక ఉద్యోగులందరి పక్షాన రు 1116 లు మహాసభ విరాళంగా యివ్వ నిశ్చయించామని ప్రకటించారు. (వి వి)

కేరళ ఎన్నికల్లో ముగ్గురు దంపతుల పోటీ

తిరువనంతపురం, జనవరి 9

కేరళలో జరుగబోతున్న ఎన్నికల్లో ముగ్గురు సతీసమేతంగా పోటీ చేస్తున్నారు వారి పేర్లివి

1 శ్రీ టి వి థామస్, ఆయన భార్య శ్రీమతి గౌరి వీరిద్దరూ కమ్యూనిస్టు మంత్రివర్గంలో సభ్యులు

2 శ్రీ కె ఎ రజాక్, ఆయన సతి శ్రీమతి ఆయేషాబాయి వీరిద్దరు కూడా కమ్యూనిస్టు అభ్యర్థులే శ్రీమతి ఆయేషాబాయి క్రిందటిసారి డిప్యూటీ స్పీకర్‌గా వున్నారు

3 కేరళ రాష్ట్ర కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ కె ఎ దామోదర మీనన్, ఆయన సతి శ్రీమతి వాల. వీరిద్దరూ కాంగ్రెసు అభ్యర్థులు.

లారీ ముఠా కార్మికుల తగాదా

అరెస్టు అయినవారిని విడుదలచేయాలని విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 9

విజయవాడ లారీ ముఠా కార్మికుల తగాదా సందర్భంలో అరెస్టు అయిన వారిని విడుదలచేయాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ వర్కర్సు యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ బూరాడ సీతారామయ్యగారూ, సిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ కొల్లంకి సుబ్బారావుగారూ, పట్టణ రిక్షా వర్కర్సు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ గొట్టిపాటి కొండలరావు, శ్రీ వల్లభు శ్రీరాములు గార్లూ ఒక ప్రకటనచేశారు అందులో ఇలావుంది

కార్మికుల కోర్కెలను నిరాకరించే కుయుక్తితో ఒకరిపై నొకరిని రెచ్చగొట్టజూచే మిల్లు యజమానుల చర్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం

జాతీయ కార్మిక నాయకుడుగా చలామణి అవుతూ యజమానుల పక్షానచేరిన సయ్యద్ అప్పలస్వామిగారి కార్మిక వ్యతిరేక పోకడను గర్హిస్తున్నాం

శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసులు అక్రమంగా ఒక పక్షం వారిని మాత్రమే అరెస్టుచేసి భీతావహం కలిగించడాన్ని నిరసిస్తున్నాం పై అధికారులు వెంటనే జోక్యం కలిగించుకుని అరెస్టయిన వారిని విడుదల చేయాలని కోరుతున్నాం

కార్మికులు ఏమాత్రమూ రెచ్చిపోకుండా సామరస్య పూర్వకంగా గత ఒడంబడికను అమలు జరుపుకోవాలని కోరుతున్నాం

ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

"కార్మిక సమస్యలలో పోలీసులు జోక్యం పెట్టుకోవడం అక్రమ"మని ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు నేడొక ప్రకటన చేశారు

అందులో ఇంకా ఇలావుంది,

"పావు-మిల్లు ముఠాల రేటు పెంపుదల కోర్కెను బలపరుస్తూ, ఆకోర్కెను పెడదారిపట్టించ జూసే యజమానుల చర్యను ఖండిస్తూ, యజమానులతో కలిసిపోయి 3 వేలమంది కార్మికుల్లో చిచ్చు పెడుతున్న అప్పలస్వామిగారి స్వార్థదృష్టిని నిరసిస్తూ, లారీముఠా వారి న్యాయమైన హక్కులను బలపరుస్తూ ప్రకటనలు చేయాలని రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలను కోరుతున్నాను"

ఆంధ్రా ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్
తమ నూతన భవన ప్రారంభోత్సవ శుభ సమయమున
మా శుభాకాంక్షలు
రాంభాయి పటేల్ & సన్స్
ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్సు ఎగ్జిబిటర్సు
మరియు డీలర్స్ ఇన్ సినిమా కార్బన్స్ & స్పేర్సు
(హెడ్డాఫీస్ · [illegible] సిటీ—సికింద్రాబాద్)
విజయవాడ - 2 గుంతకల్లు
ఫోన్ 121 గ్రామ్సు: MOVITONE ఫోన్: 113

ఆంధ్ర ఫిలిం ఛాంబర్ నూతన
భవన గృహప్రవేశమహోత్సవ
శుభ సమయమున
మా హృదయ పూర్వక
శుభాకాంక్షలు
విజయ పిక్చర్స్
విజయవాడ - గుంతకల్

కళాప్రియులకు అపూర్వ అవకాశము
ఆంధ్రా ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్సువారి
నూతన భవన గృహప్రవేశ సందర్భమున
విజయవాడ జైహింద్ టాకీస్‌లో
11-1-1960 సోమవారం రాత్రి 9 గంటలకు!
ఖండ ఖండాంతర ఖ్యాతి గాంచి ప్రపంచసుందరి పలు ప్రధాన నగరాలలో అశేష ప్రశంసలు పొంది కొలది రోజుల క్రితమే మన ఆతిథ్యమందిన అమెరికా ప్రెసిడెంటు సమక్షమున ఢిల్లీ రాష్ట్రపతి భవనములో నృత్య ప్రదర్శనలు సలిపిన,
[illegible] కమలా లక్ష్మణ్ అండ్ పార్టీ
భరతనాట్యం జానపద నృత్య ప్రదర్శనలు
తప్పక చూడవలసినవి - చూచి ఆనందించ వలసినవి
రేట్లు రు 10/- 5/- 3/ 2/-
టిక్కెట్లు, శ్రీనివాస పూర్ణా పిక్చర్సు ప్రయివేట్ లిమిటెడ్, వాహిని పిక్చర్సు ప్రయివేట్ లిమిటెడ్, జైహింద్‌టాకీస్, రాజకుమారిటాకీస్ వారివద్దదొరకును
మొదటిరెండు తరగతులకు 10-1-60 తేదీ నుండి అడ్వాన్సు బుక్కింగు కలదు

ది విజయవాడ - మద్రాస్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ
ఫోన్ 119 (రిజిష్టర్డు) తంతి: TRANSPORT
ప్రొప్రయిటర్లు, మొగళ్ళపు బ్రదర్సు, లారీ ఓనర్సు & ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టర్సు
కెనాల్ రోడ్ — విజయవాడ-1
డెయిలీ ఎక్స్‌ప్రెస్ పార్శిల్ సర్వీస్

తేది 11-1-60 తేదీ నుండి వరంగల్లు అమ్మంమెట్టు జగ్గయ్యపేటలలో మా బ్రాంచి ఆఫీసులను ప్రారంభించి వరంగల్లు నుండి గుంటూరుకు డెయిలీ ఎక్స్‌ప్రెస్ పార్శిల్ సర్వీసు మూయబడిన వాహనంలో మీ సామానులను సురక్షితముగా న్యాయమైన రేట్లకు రైలు ప్రకారం రవాణా చేయబడునని తెల్పుటకు సంతసించుచున్నాము.
ఈ అవకాశమును మా ఖాతాదారులందరు వినియోగించుకొని మాకు ప్రోత్సాహ మివ్వవలసిందిగా కోరుచున్నాము
బ్రాంచీలు . మద్రాస్ గుంటూరు, విజయవాడ-2, జగ్గయ్యపేట అమ్మంమెట్టు వరంగల్లు హైద్రాబాదు.

[illegible] ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ [illegible] విజయవాడ-2.